REGISTERED No. 1118

అనుబంధము

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHUPRASAD

Vol. 27 } మద్రాసు 26-5-40 ఆదివారము MADRAS, SUNDAY MAY 26, 1940 { No. 52

బ్రిటనుకు సర్ రాధాకృష్ణగారి సూచనలు

శాసనసభ్యులకు జీతములు తీసివేయుట

ఫ్లాండర్సు యుద్ధం

మిత్రమండలి సైన్యములు బాగుగా పోరుచుండుట

జర్మనులకు గొప్పనష్టము

(రూటర్)

పారిసు, మే 25:—

నిన్న సాయంత్రమయ్యేటప్పటికి సోమునదీ ప్రాంతమున మాస్థానములను మేము బలపరచుకొంటిమి. ఈచర్యలలో కొద్దిమందిని ఖైదీలుగా పట్టుకొంటిమి, రాత్రి రంగమంతటా చెప్పదగిన దేమీ లేదు అని ఒక ప్రకటన తెలుపుచున్నది.

తీవ్రపోరాటమున శత్రువుకు గొప్పనష్టములు

పారిసు, మే 25:—

పరిస్థితిలో ముఖ్యమైనమార్పు ఏమీ లేదని ఒక ప్రకటన తెలుపుచున్నది. మన సైనికులు గట్టిగా పట్టుదలతో పోరాడుచున్నారు. ఇది శత్రువు చేసే తీవ్రయత్నాన్ని సూచిస్తున్నది. అన్ని పోరాటములలోను జర్మనులకు గొప్ప నష్టములను మనవారు కలిగించుచున్నారు. ఎయిన్, మ్యూజునదుల మధ్యను చురుకుగా పోరాటము ఇంకా సాగుచున్నది. గత కొద్ది దినములలో, మనదే పైచేయి అయినది.

మిలిటరీ పరిస్థితి

పారిసు, మే 25:—

మిలిటరీ పరిస్థితినిగురించి ఒక ఫ్రెంచి సైనిక శాఖాప్రతినిధి ఇట్లు కష్టముగా చెప్పాడు:—

ఉత్తరమున బ్రిటిషు, బెల్జియను సైన్యములు ఏర్పాటుచేసుకొన్న క్రొత్తస్థానములపై జర్మనులు దాడితీసారు. బెల్జియనులు బరులు దెబ్బతీసారు.

వాలెన్సియెన్—కాంబ్రే—ఆరాసు భాగములో, యుద్ధము ఇంకా తీవ్రమగుచున్నది. పికార్డీసందుకు పశ్చిమభాగమున జర్మను ఆర్మర్డు, మోటారుదళములు ముందుకు సాగి, ఆరాసుకు వాయవ్యమున కొన్నిగుట్టలను ఆక్రమించినవి.

సెయింటు ఓమరు ప్రాంతమున పోరాటము సాగుచున్నది. జర్మనులు బలోనుమీద దాడి సాగించుచున్నారుగాని ఇవాళసాయంత్రంవరకు ఆపట్టణము ఆక్రమించలేకపోయినారు.

సోమునదిమీద స్థానికముగా ఫ్రెంచిచర్యలు సాగుచున్నవి. నిజంగా, కొంత ధైర్యము కలిగినదని చెప్పాలి. ఉత్తరమున మిత్రమండలి సైన్యములను చుట్టుముట్టేసినామని జర్మనులు చెప్పుకొనేమాటలు నిజముకాదనే చెప్పాలి. ఆవి సముద్రముద్వారా రాకపోకలు కలిగి, కావలసినన్ని సరఫరాలు పొందుచున్నవి అనిమాత్రం చెప్పితే చాలు.

ఆరాసుకు, ఏమియన్సుకు మధ్యభాగమున చొరబడిన జర్మను ఆర్మర్డుదళములు ఉత్తరమునున్న మిత్రమండలి సేనానివహముల పశ్చిమ పైపున దాడితీసినది. అని సెయింటు ఓమరువద్ద నిలిపివేయబడినవి. ఆశత్రుదళములు ఆరాసుకు వాయవ్యదిక్కున కొన్నికొండగుట్టలనే చేరగలిగినవి. ఇంతవరకు పికార్డీసందులో వ్యవహరిస్తున్న జర్మనుదళములు కేవలం శీఘ్రగమనదళములు, ఆర్మర్డుమోటార్లు,మోటారు పదాతిదళములుగానే ఉన్నవి. ఆసందులోనికి ఇంకా అసలు పదాతిదళము చొరలేదు.

ఫ్లాండర్సుయుద్ధము విస్తృతమును తీవ్రమును అగుట

పారిసు, మే 25:—

ఫ్లాండర్సులోని పెద్ద యుద్ధము మరీ మరీ విస్తృతమగుచున్నది; అని ఒకఫ్రెంచి అధికారవ్యాఖ్యాత ఇవాళ తెలిపెను. పోరాటము అతితీవ్రముగ ఘోరముగ నున్నది. ఈ వరకే జర్మనులకు అపారనష్టములు కలిగినట్లున్నది గాని, యుద్ధములో ఇంతవరకు పెద్ద మార్పు ఏమీ కలుగలేదని కూడ అతడు తెలిపెను.

కాంబ్రేకు ఉత్తరమున, పశ్చిమమున అతి ఘోరముగా యుద్ధము జరుగుచున్నదని కూడ ఆ వ్యాఖ్యాత చెప్పెను. పికార్డీలోని సందు సందుగా జర్మనులు ఇంకా అనేక ఆర్మర్డుదళములను అబిన్లీ, బలోనులపై క్రుమ్మరించిరి సెయింటు ఓమరువద్ద పోరాటములో నాజీ యంత్రీకృతపైన్యదళములు ఆపబడినవి అక్కడి నుండిపైపున జర్మనులు మరికొన్ని రక్షణదళములను పంపిరి.

బోనునదిని ఎడమగట్టుమీద ఫ్రెంచివారు శత్రునాశనకార్యములను సాగించి, వందలాది శత్రువులను ఖైదీలుగా పట్టుకొనిరి.

బలోనువద్ద తీవ్రయుద్ధము

జర్మనులు ఇంకా కెలే చేరలేదు

శత్రువుకు గొప్ప నష్టములు

(రూటరు)

లండను, మే 25:—

పరిస్థితి అతివిషమముగా నున్నదని ఇవాళ మధ్యాహ్నము లండను అధికార బృందమునారు తెలుపుచున్నారు. కాని, జర్మనులు అనుసరించే యుద్ధ విధానమునందు బలము, దుర్బలము కూడ ఉన్నదని జ్ఞాపకముంచుకొనవలెను. ధైర్యము వీడ దానికి కారణమేమీ లేదు. మిత్రమండలివారు కలిసి ప్రయత్నిస్తే, ఇప్పటికైనా పరిస్థితిని మార్పగలరు.

జర్మనులు కెలే చేరలేదు

లండను, మే 25:—

బలోనులో పరిస్థితి ఇంకా గందరగోళముగనే ఉన్నదని ఇవాళరాత్రి ఒక మిలిటరీఉద్యోగి తెలిపెను. అక్కడ తీవ్రమైన పోరాటము జరుగుచున్నది.

ఇవాళసాయంత్రము 7-15 అప్పటికి జర్మనులు కెలే చేరలేదనికూడ అతడు చెప్పెను ఫ్లాండర్సులో యుద్ధము "ఇప్పుడే ప్రారంభమగుచున్నది."

బలోను ఇంకా మిత్రమండలివారి చేతిలోనున్నది

ప్యారిసు, మే 25:—

ఇవాళసాయంత్రము చాలావరకుకూడ బలోను ఇంకా మిత్రమండలివారివశమున నున్నదని ఇవాళ రాత్రి మిలిటరీప్రతినిధి ఒకడు తెలిపెను. కెలేను ఫ్రెంచివారు దట్టముగా రక్షిస్తున్నారు.

జర్మను మోటారు సైన్యదళములపై బాంబులు

లండను, మే 25:—

బలోను దగ్గర కోస్తారస్తాలలో జర్మను మోటారు సైన్యదళములు ఉండడం చూచి, శుక్రవారంతా వాటిపై బ్లెన్హీం బాంబర్లు (బ్రిటిషువారివి) తీవ్రముగా బాంబులు వేసినవి. ఆబాంబర్లు వేసుటమొదలు చీకటిపడే వరకు విమానకుండ దెబ్బలుతీయగా గస్తీ తిరుగుచుండినవి. అనేకదాడి విమానములకు విమాన ధ్వంసక ఫిరంగులు, సంచలన స్థిరంగులనుండి కాల్పబడిన గుండ్లు తగిలినవి. కాని, నైమానికులకు ఎవరికీ దెబ్బ తగలలేదు. బాంబు వేయబడిన ఒక రహదారి నావ ఫోటోలు తీసుకొనబడినవి. సాయంకాలము ముఖ్యమైన కాలవంతెనపై దెబ్బతీసి, నాశనము చేయబడినది సుమారు 300 బాంబులు వేయబడినవి. ఈ చర్యలలో పాల్గొన్న విమానములన్నీ భద్రంగా తిరిగివచ్చినవి. మనవైమానికులలో ఒకనికే, అది కొద్దిగా, గాయములైనవి. అని విమాన మంత్రివర్గమువారు ప్రకటించుచున్నారు.

మొదటిపర్యాయము బెల్జియప్పుడు రస్తాలు కలిసే చోట ఒకపొలంలో 40 మోటారు యానములు నిలచి ఉండగా చూచి, వాటిపై తొమ్మిది బ్లెన్హీం బాంబర్లు బాంబులు వేసినవి. కొన్ని గుండ్లు ఆ సమీపమందే బండ్లలో ప్రేలినవి. ఆ తర్వాతనే, మరికొన్ని బ్లెన్హీంలు మరొక చిన్న ఆర్మర్డు పోరాటపు బండ్లు, సరఫరాలారీల పంక్తిపై బాంబులు వేసినవి. రెండు యింజనులు గల శత్రువిమానములు 15 వాటికి సమీపములో నున్న బ్లెన్హీంబాంబరుపై దూకినవి గాని, బ్లెన్హీంలకు తోడు బ్రిటిషు పోరాటవిమానములు కనపడగానే పారిపోయినవి. అదే శత్రుపంక్తిపై తర్వాత మరింత బలిష్ఠమైన బ్రిటిషువిమానదళము 150 బాంబులను వేసి అనేక దెబ్బలనుతీసినది. శుక్రవారంనాడు ఇంకా ఆ తర్వాత, కోస్తాకు కొంతదూరముననున్న విమానధ్వంసకఫిరంగిదళములపైనను, ఇంకా ఇతర ఆర్మర్డు మోటారుబండ్లపైనను తీవ్రముగా బాంబులు వేయబడినవి; అని కూడ బ్రిటిషు విమానమంత్రివర్గమువారు ప్రకటించిరి.

బలోను అంత ముఖ్యముగాదు

లండను, మే 25:—

గతయుద్ధములోవలెగాక ఇప్పుడు బ్రిటిషు దండయాత్రాసైన్యమునకు బలోను అంత ముఖ్యమైనస్థానముగారు అని రూటరు మిలిటరీ విలేఖరి తెలుపుచున్నాడు. ఈ సైన్యములు దిగినప్పటి నుండీ, అన్నిగుడ్లను ఒకబుట్టలోనే పెట్టడం యుక్తిహీనముగా నుండునని గుర్తించబడినది. అందువలన క్వార్టరు మాస్టరు జెనరలు శాఖ విస్తారంగా వ్యాపింపబడియున్నదనికూడ అతడు తెలుపుచున్నాడు.

పశ్చిమరంగమునుండి తిరిగివచ్చిన ఒకబ్రిటిషు ఉద్యోగి బి. బి. సి. లో ప్రసంగిస్తూ, మిత్రమండలి సైన్యముల ధైర్యము, ఉత్సాహము, నిశ్చయమును గురించి ప్రస్తావించెను. చక్కగా ఆయుధాది పరికరములు గలిగిన ఫ్రెంచిసేనలు ప్రతిచోట నడుచుచున్నవి. అన్ని నగరములలోని సివిలియనుప్రజలు శాంతముగా క్రమశిక్షణతో వర్తిస్తున్నారనికూడా అతడు తెలిపెను.

యుద్ధవార్తా నిషేధం

వివరముల దెలువకుండుటవసరం

అధికారవర్గ ప్రకటన

(రూటరు)

లండను, మే 25:—

ఇప్పుడు పశ్చిమరంగములలో జరుగుచున్న యుద్ధములలో ఏవిధంగా చర్యలు జరుగుచున్న దానిని గురించి పూర్తిగా మౌనము వహించడం అత్యవసరము. ఇది ముఖ్యాంశము, అని లండను లోని అధికారబృందమువారు తెలుపుచున్నారు. ఈ విధంగా ప్రజలు వార్తల విషయములో ఆత్మనిగ్రహము చూపడం యుద్ధఫలితమునకు వారుచేసే సేవలలో ఒక భాగమని చెప్పాలి. సైన్యసంచలనము, యుద్ధచర్యలను గురించి మౌనము వహించుట అతిముఖ్యము. యుద్ధములో ఏదో ఒక నిర్ణయము తేల్చగల చర్య తీసుకొనే టంతవరకు అతి స్వల్పముగ వార్తలు రాగలవని ప్రజలు భావించాలి. ఈనిషేధము కొన్నాళ్లవరకు ఉండగలదు.

పరిస్థితి విషమముగా నున్నదిగాని ధైర్యము వీడ నక్కరలేదు

ఇప్పుడు, పరిస్థితి అతి విషమముగను, అతి గందరగోళముగాను ఉన్నదని లండనులోని అధికారబృందములవారు తెలుపుచున్నారు.

పరిస్థితి ఏ మాత్రం బాగుపడినదని సూచించగల స్పష్టమైన వార్త లేమీ లేవు. అయినా, ధైర్యము వీడుటకు కారణమేమీలేదు. మిత్రమండలి శ్రేణికి ఉత్తరమున వెనుక ప్రదేశాలలో శత్రుటాంకులు అనేకములున్నవి. ఈ సైన్యనివహము లేమిటో ఇప్పుడు చెప్పడానికి సాధ్యము కాదు. సైన్యసంచలనము గురించిగాని, ఇప్పుడు యెక్కడ యుద్ధము జరుగుచుండేదిగాని ప్రజలకు ఇప్పట్లో తెలపకుండుట అవసరమని ఫ్రెంచి హైకమాండువారు భావిస్తున్నారు. అందువల్ల, గొప్ప యుద్ధమొకటి సాగుకాలములో ప్రజలు ఓపికపట్టి ఉండాలి. ఇలా కొంతకాలము వార్తలు లేకుండ ఉండగలదు. బోలోను ప్రాంతములోగాని, కెలే ప్రాంతములోగాని ఏమి జరుగుచున్నదో లండనులో తెలియడం లేదు.

విరామకాలమున పనిచేయు సివిలు ఉద్యోగుల సంసిద్ధత

లండను, మే 25:—

విరామకాలములందు పని చేయుటకు తాము సిద్ధముగ నున్నట్లు బ్రిటనులో సివిలు ఉద్యోగులు ప్రభుత్వమునకు తెలిపిరి. ఇందులకు ప్రభుత్వము వారు కృతజ్ఞత ప్రకటించి తగువిధమున వీరిని ఉపయోగించు విషయమై ఆలోచించుచున్నారు

సిడానుకు దక్షిణమున జర్మనులు ఆపబడిరి. సందు సందుగా పంపబడిన జర్మనుదళములతో మోటారు పదాతిదళము బలహీనముగా నుండెను. అవి వాయవ్యదిక్కుగా కోస్తాకు వెళ్లుచుండినవి. ఇంకా బలహీనదళములు పికార్డీలోని జర్మను తుడిభాగమునకు రక్షణగా నుండుటకుగాను ఉత్తరముగా, వాయవ్యముగా పంపబడినవి. వీటిని సులభముగానే సెయింటు ఓమరువద్దగల ఆపివేయవీలైనది.

బలోనుపరిస్థితి ఇంకా స్పష్టంకాలేదు కాని, కెలేమీద దాడి జరగలేదు. అయి, బయనునది మీద, జర్మనులు సుమారువారంనాడు పట్టుకొన్న భూమి అంతా ఇప్పుడు తిరిగి పట్టుకొనబడినది, అని అతడు చెప్పెను.

బెర్లిను ప్రకటన

బెర్లిను, మే 25:—

బెల్జియం సైన్యం, ఫ్రెంచి మొదటి తొమ్మిదవ, ఏడవ సైన్యములలో భాగములు, బ్రిటిషు దండయాత్రా సైన్యములో ఎక్కువ భాగము-వీటన్నిటి చుట్టూ వలయము మూసివేయబడినదని హైకమాండు ప్రకటన తెలుపుచున్నది. ఈవలయమునకు తూర్పున, ఘెంటు, కూర్ట్రాయి పట్టుకొనబడినవి. వైమానికులను జర్మనులు పట్టుకొనిరి. నిల్లర్సు, సెయింటుఓమరుపైన కొండల గ్రీవు లైన్సువరకు జర్మను వశమున నున్నవి. శత్రువుకు నిన్న 84 విమానములు నష్టమైనవి. ఏడు జర్మను విమానములు కనపడుట లేదు. అని ఆ ప్రకటనలో తెలుపబడినది.

శత్రుసేనానివహములపై బాంబులు

బ్రిటిషు బాంబరు విమానముల చర్యలు

శత్రువిమానములు కూల్చబడుట

(రూటరు)

లండను, మే 25:—

నిన్నరాత్రి ఫ్రాన్సు ఈశాన్యభాగమున, బెల్జియం దక్షిణభాగమున, జర్మనీలో పెద్ద యెత్తున బ్రిటిషు బరువు బాంబర్లు విస్తారంగా వ్యవహరించి యానపంక్తులు, సైనిక నివహములు, గోడ్లు, రైలు కలయికలు, వంతెనలు, రైలు మార్గము, సామగ్రి వీటి అన్నిటిపై దెబ్బతీసినవని విమానమంత్రివర్గమువారు ప్రకటించుచున్నారు. చాలా విస్తారభాగమున శత్రు రాకపోక మార్గములు తలక్రిందు చేయబడినవి. అనేకమంటలు రేపబడినవి, చాలానష్టము కలిగించబడినది. ఈచర్యలలో మన విమానములు మూడు నష్టమైనవి.

ఇవాళంతా అసలు యుద్ధరంగమున నున్న బెల్జియను, ఫ్రెంచి, బ్రిటిషు సైన్యములకు బ్రిటిషు బాంబరు విమానములు మంచి ఒత్తాసి చేసినవి. పోరాట విమానములు ఎడతెగక యుద్ధభూమిపైనను, ఫ్రాన్సు ఉత్తరభాగమునను గస్తీతిరుగుచుండినవి. వాటిలో ఒక హరికేనువిమానమువూత్రము నష్టమైనది. జర్మనువిమానములు 12ను కూల్చనైనా కూల్చినవి, లేదా తీవ్రముగా నష్టపరచినవి.

రెండు హెంకెలు విమానములు కూల్చబడుట

రాజవిమానదళముతోనున్న రూటరుప్రత్యేక విలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు:—అనేక బ్రిటిషువిమానములు కలసి నిన్నరాత్రి ముఖ్యంగా మ్యూజునదీ పొడుగున ఆర్బెన్సుభాగమున ముఖ్యమైనలక్ష్యములపై బాంబులు వేసినవి. శత్రు సరఫరా, రిజర్వులపనిని తలక్రిందుచేసి, ఆలసింపచేసినవి. పరిగా కనబడకపోయినా, ఈదాడిలో నుంచి ఫలితములు కలిగినవని చెప్పబడుచున్నవి. జర్మను సరిహద్దుదాటినతర్వాత, ఈ విమానములు సంతేనలను, కౌన్వాయిలను బాంబుచేసినవి. అన్ని బాంబర్లు భద్రంగా తిరిగివచ్చినవి, ఒక్కటి మాత్రం విధిలేక దిగవలసి వచ్చినది. కాని, తర్వాత ఇంటికి వచ్చివేసినది. మన విమానధ్వంసక ఫిరంగులు రెండు జర్మను హెంకెలువిమానములను కూల్చినవి.

ఛానెలుకోస్తాప్రాంత చర్యలు

లండను, మే 25:—

విమానమంత్రివర్గ ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది:—

"నిన్న నౌకాదళమునకుచెంది, నేలమీద నిలచియున్న విమానములు కొన్ని రాజవిమాన దళమునకుచెందిన మధ్యరకం బాంబర్లతో కలిసి, ఛానెలుకోస్తాదగ్గరనున్న శత్రునివహములపై పదే పదే అల్లరిదెబ్బలు తీసినవి. నౌకాదళవిమానము ఒక పర్యాయము శత్రుఆర్మర్డు మోటారుబండ్లపై తీసినదెబ్బలో, కనీసము మూడు శత్రుటాంకులకు నిప్పంటుకొన్నది. ఇతరములు చెడిపోయినవి. రాటర్డాందగ్గర శత్రునూనెడిపోలపై తిరిగి ఇవాళ ఉదయం దెబ్బతీయబడినది. డచ్చికోస్తాప్రాంతమున శత్రు మోటారుటూర్పెడో పడవపై బాంబులువేసి, దానిని ముంచినవి. రాజవిమానదళమునకు చెందినబరువు బాంబర్లు తిరిగి నిన్నరాత్రి అంతా మరుపుగా పనిచేసినవి."

40 జర్మను విమానములను నష్టపరచుట

లండను, మే 25:—

నిన్న బ్రిటిషు పోరాటవిమానములు ఫ్రెంచి బెల్జియను కోస్తాలపై సంచరించి మరి 40 జర్మను విమానములను నాశనముచేసినవి, లేదా తీవ్రముగా నష్టపరచినవి. మనకు అందులో నాల్గవంతే నష్టమైనది. ఇంతవరకు శత్రువిమానములు 120 కూల్చబడినవి. అని విమాన మంత్రివర్గమువారు ప్రకటించుచున్నారు.

నిన్నటి పోరాటము హెంకెలు 126 తో ప్రారంభమై, హెంకెలు 126 తో అంతమయింది. మొదటిదానిని స్పిట్ఫైర్ విమానములు తాకినవి. అది ఆకాశములోనే బద్దలై, కేలేకు ఆగ్నేయముగా మండుచు కూలినది. ఆఖరుది తప్పించుకొనుటకు ప్రయత్నించేస్తూ పొలాలను దాటడానికి ప్రయత్నించినది. ఆసమీపముననే కూలి మండిపోయింది.

హరికేను విమానములజట్టు ఒకటి 30 హెంకెలు, డార్నియరు విమానముల గుంపును డంకర్కు, కెలేల మధ్య తాకగా వాటిని రక్షించుచున్న మెస్సరు స్మిట్సువిమానములు పోరాటమునకుశీఘ్రముగ తొలగినవి. హరికేనులు తొలుత 5 లేక 6 శత్రు బాంబర్లను కూల్చినవి. ఆ తర్వాత 22 వేల అడుగుల ఎత్తుకు ఎగిరి మూడు మెస్సరుషిట్సు విమానములను పనిచేయనీయకుండ చేసినవి. 11 శత్రువిమానములను కూల్చిన 11 స్పిట్ఫైర్ విమానములు మెస్సర్సుషిట్సులచే పరిరక్షితమైన బాంబర్లను కూడ తగుముండినవి. రెండు ఘంటలతర్వాత, కొంతవిశ్రమించి తర్వాత, ఈ బ్రిటిషువిమానములు తిరిగి పనిచేసి, నాలుగు మెస్సరు స్మిట్సు రకము విమానములను కూల్చినవి.

మరొక స్పిట్ఫైర్దళము దినమంతా జయములను పొందినది. అని సద్దిభోజనమువేళకే లేకు సమీపంగా ఒక హెన్షెలును కూల్చి, మధ్యాహ్నభోజనము ముందు ఆస్టెండుదగ్గర ఒక కొంగరు విమానమును, ఒక డార్నియరును, జంకర్సును, మరికొంత సేపైన తర్వాత, మరొక డార్నియరును, రెండు జంకర్లను ఒకేవేళప్పుడును, (4 ఘంటలు) రాత్రిభోజనము ముందు రెండు మెస్సరు స్మిట్సు విమానములను కూల్చినవి.

ఫ్రెంచివిమానదళపు అద్భుతచర్యలు

లండను, మే 25:—

ఫ్రెంచిసైన్యములో ముందుశ్రేణిలోనున్న విమానదళముతోనున్న రూటరు ప్రత్యేక విలేఖరి, గత రెండు వారాలనుండి జర్మను మూకలతో పోరాడుచూ దినానికి 16 ఘంటలు పనిచేసి అలసిపోయిన పైలట్లను వారి విశ్రమస్థానమున కలుసుకొని మాట్లాడగా, వారు గగనపాటు కలిగించే అద్భుత కథలు తెలిపిరి.

ఈ ఒక్కదళము గత 12 దినాలలో 45 శత్రువిమానములను మునిగించింది. మరొకజట్టు నూరు శత్రువిమానములను కూల్చినది.

అయిదు విమానాలతో 40 మెస్సరుషిట్సులతో పోరినది ఒక కెప్తాను చెప్పెను.

ఇప్పుడు జర్మను దాడులకు మిత్రమండలివారు అలవాటుపోయినారని అతడు తెలిపెను.ఇప్పుడు ఆరు ఫ్రెంచి విమానాలు 40 జర్మనుల విమానాలను సమీపిస్తే, అవి ప్రాయకముగా పారిపోతాయి. జర్మను పైలట్లకు 52 ఘంటల తరిబీదు మాత్రమే ఉండినది, ఫ్రెంచివారికి 5 సంవత్సరముల తరిబీదు. జర్మనులు మనుష్యులను నిలపి ఉంచుకొనుటలేదు. ఫ్రెంచివారికి అనేకమంది పైలట్లు రిజర్వులో నున్నారని అతడు చెప్పెను.

కెంటులో విమానదాడి-వృథాఅలజడి

యార్కుషైరు ఈస్టుఆంగ్లియాలో కొద్దినష్టము

(రూటరు)

లండను, మే 25:—

ఇవాళ వేకువన తూర్పుకెంటులో విమానదాడి హెచ్చరిక ఇవ్వబడినదని విమానమంత్రివర్గమువారు తెలుపుచున్నారు. వాడ్లెనులు ఈలలువేస్తు నీగులవెంట పరుగెత్తారుగాని, ఆతర్వాత అరగంటవరకు విమానములశబ్దముగాని, ఫిరంగుల శబ్దముగాని వినబడలేదు. 105 నిమిషముల తర్వాత ఆలొక్లియర్ సూచన ప్రయోగించబడినది. విమానములు కనబడలేదు, కాని కోస్తాకు దూరముగా బాంబులు వేయబడినవనుకొనుచున్నారు. నష్టమేమీ కలగలేదట.

మరొక కెంటుకోస్తాపట్టణములో విమానదాడి హెచ్చరిక నూరునిమిషములసేపు సాగినది. సర్చిలైట్లతో కోస్తాప్రాంతమున శత్రువిమానములను కొన్ని వాటిని చూచి, విమానధ్వంసక ఫిరంగులు ప్రేలిచినతర్వాత విమానదాడి హెచ్చరిక జేయబడినది. ఆ విమానములు ఆతర్వాత పారిపోయినవి. కాని, హెచ్చరికకు ముందు ఒక్క విమానము ఘోషశబ్దము వినబడినది.

యార్కుషైరు, ఈస్టు ఆంగ్లియాలో కొద్దినష్టము

విమానమంత్రివర్గములోని దేశభద్రత శాఖవారు ఇవాళ ఉదయం ఇట్లు ప్రకటించినారు:

"నిన్నరాత్రి శత్రువిమానములు యార్కుషైరులోని ఉత్తర రైడింగులో బాంబులు వేసినవి. 8 మంది సివిలియనులకు గాయములైనవి. ముగ్గురు ఆస్పత్రిలో చేర్చబడిరి. కొంత నష్టముకలిగినది. ఈస్టు ఆంగ్లియా గ్రామీణ భాగములలోకూడ బాంబులు పడినవి. కాని ఎవరికి దెబ్బతగలలేదు. రెండు కుటీరాలకు కొద్దిపాటి నష్టము కలిగినది. విమానరక్షణ ఏర్పాట్లు పనిచేసినవి."

ఇటలీ అభయం

బాల్కను రాజ్యములశాంతి

సైనికసన్నాహ వదంతులసత్యములు

ప్రేమపత్రిక ప్రకటన

బెల్గ్రేడు, మే 25:—

బాల్కను రాజ్యముల విషయమై చర్య తీసికొన వలయునను ఉద్దేశము ఎంతమాత్రము లేదనీ అన్నీ బాల్కను రాజ్యములకు ఇటలీ ప్రభుత్వమువారు అభయ మొసగినట్లు తెలియుచున్నది. బాల్కను రాజ్యములపై దాడివెడల వలయునను ఉద్దేశములో ఇటలీ ప్రభుత్వమువారు తమ సైనిక సన్నాహములను గావించుకొనుచున్నారని వ్యాపింప చేయబడిన వదంతులు కేవలము నిరాధారమైనవనియు, బాల్కను రాజ్యములకు యుద్ధము వ్యాపింపకూడదని ఇటలీ ప్రభుత్వమువారు నిశ్చయించుకొనియున్నారనియు, బాల్కనురాజ్యములతో ఇటలీ గావించుకొనిన ఒడంబడికలు సంపూర్ణముగ పాటింపబడుననియు తమ రాయబారుల ద్వారా ఇటలీ ప్రభుత్వమువారు అన్ని బాల్కనురాజ్యముల ప్రభుత్వములకు అభయ మొసగినట్లు 'ప్రేమి' పత్రిక ఒకవార్త ప్రకటించినది. ఈపత్రిక ప్రకటించిన వార్త నిజమైనదనియు, ఇటలీ ఉద్దేశములను విపరించు సందేశము యుగోస్లేవియా విదేశాంగశాఖ కార్యాలయమునకు చేరినదనియు బెల్గ్రేడు ప్రముఖులు అభిప్రాయము తెలుపుచున్నారు.

సోవియటు ప్రభుత్వమువారు ఇటీవలనే బాల్కను రాజ్యముల విషయమై తమ విధానమును పరిచయము ఒకప్రకటన గావించియుండిరి. ఇటలీ అభయమును రష్యా ప్రకటనను మిత్రమండలి అధికారులు శ్రద్ధతో పరిశీలించుచున్నారు.

ఇటలీ యుద్ధమునకు దిగినచో?

విదేశరాయబారులకు పోపు ఆశ్రయ మొసగును

వాటికనునగరము, మే 25:—

ఇటలీప్రభుత్వము యుద్ధమునకు దిగినచో రోమునగరమునందున్న విదేశరాజ్యముల రాయబారులు తమదేశములకు పోవునదియు లేక ఇటలీలోనే యుండునదియు తెలుపవలయునని పోపు కార్యదర్శి అన్ని విదేశరాజ్యముల రాయబారులకు లేఖలు పంపిరి. రోమునగరమునందే యుండ నుద్దేశించు రాయబారులకు వాటికనునగరమున ఆశ్రయ మొసగబడునని యు, రాయబారికి అతని కార్యదర్శికిమాత్రమే నివాసము లేర్పరుపబడునని యు, వెంటనే ప్రత్యుత్తరములు పంపవలయునని తన లేఖలలో పోపుగారి కార్యదర్శి సూచించిరి.

15 మంది ఫ్రెంచి సేనానుల బర్తరఫు

వేగాండుగారు సర్వసేనానియైనతర్వాత ఫలితము

(రూటరు)

పారిసు, మే 25:—

ఇప్పుడు సాగుచున్న మిలిటరీ చర్యల ఫలితంగా, అన్ని రంగములకు సర్వసేనానిగా వేగాండుగారు ఈవరకే నియమింపబడిరి. ఇప్పుడు హైకమాండులో ముఖ్యమైన మార్పులు చేయబడినవి. ఇవాళటినుండి, 15 మంది సేనానులు ఉద్యోగాధికారమునుండి తొలగింపబడిరి. ఇలా తొలగింపబడినవారిలో సైన్య, సైన్యకోర్ నాయకులును, అనేకమంది డివిజనల్ కమాండరునూ, పెద్దదళ సేవలపై అధికారులుగా నున్న కొంతమంది ఉద్యోగులును ఉన్నారు; అని ఫ్రెంచి ప్రధాని కార్యాలయమునుండి ఇవాళ ప్రకటింపబడినది.

ఉత్తర ఐర్లాండు మంత్రివర్గ సమావేశము

లండను, మే 20:—

ఉత్తర ఐర్లాండులో నాజీల కుట్రలను నిరోధించుటకై తగుచర్య తీసికొనువిషయమై ఆలోచించుటకు ఉత్తర ఐర్లాండుమంత్రివర్గపు ప్రత్యేక సమావేశము నేటిదినము జరిగినది.

దేశసంపదను కేంద్రీకరించుట

బ్రిటనువ్రజల కర్తవ్యము

ట్రేడు యూనియను సంఘములకు చర్చిలు సందేశము

లండను, మే 25:—

నేటిదినము లండనులోజరిగిన ట్రేడు యూనియను సంఘముల కార్యవర్గ సమావేశమునకు ప్రధాని చర్చిలుగారి క్రింది సందేశమంపిరి :— దేశపు అవసరములను పాటించుట మీరుల ప్రధాన ఘనవిషయము. ఈ బాధ్యతను మనము తప్పించుకొనజాలము. ఈసమయమున మన మీ బాధ్యతను సక్రమముగ నిర్వర్తింపకుండిన ఆపదపాలయ్యెదము. జాతి సంకల్పమునకు చిహ్నముగ అన్నిపక్షములప్రతినిధులతో నూతన మంత్రివర్గ మేర్పడుటచే ఈ బాధ్యతల్ను పూర్తిగ నిర్వర్తించుటకు అనుకూలమగు పరిస్థితు లేర్పడినవి. ఈసమయమున కార్మికులు కొంత త్యాగమును ఓర్పును ప్రకటింపవలసియున్నది. కార్మికులు ఈ సందర్భమున తమ బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించెదరని నమ్ముచున్నాను. క్షణక్షణమునకు పరిస్థితులు మరింత విషమముగ మారుచున్నవి. దేశసంరక్షణకు, స్వాతంత్ర్యమును నిలపపెట్టుకొనుటకు యుద్ధమున విజయము గాంచుటకు మనము దృఢ సంకల్పముతో పని చేయవలసియున్నది.

బ్రిటనులో సేనకు రిక్రూటుమెంటు

లండను, మే 26:—

20 సంవత్సరముల వయస్సుకు పైబడినవారు సేనలో చేరుటకై తమ పేర్లను రిజిష్టరు చేసికొనవలయునని ప్రభుత్వమువారు ఉత్తరువులను ప్రకటించి యుండిరి. నిన్నటినుండి రిజిస్ట్రేషను ప్రారంభింపబడెను. నిన్నటిదినము మాత్రము 326 వేల మంది తమపేర్లను రిజిష్టరు చేయించుకొనిరి. ఒక్కదినములో ఇన్నిపేర్లు రిజిష్టరు అగుటకిదియే మొదటిపర్యాయము. వీరిలో 8439 మంది యుద్ధమునందు పాల్గొనుట మనస్సాక్షికి విరుద్ధమైన కార్యమని తలచుచున్నట్లు తెలిపిరి. యుద్ధము ప్రారంభమైనది మొదలు 20 లక్షల మంది పేర్లు రిజిష్టరు చేయబడినవి.

భవిష్యత్తును గురించి ధైర్యము

దూవాలు సేనాని వ్యాసము

పారిసు, మే 25:—

"భవిష్యత్తును గురించి మనము ధైర్యంగా ఉండకుండడానికి కారణము లేదు" అని జర్నల్ డెస్ డిబేట్సు పత్రికలో దువాలు సేనాని వ్రాస్తున్నాడు. "తొలుత తప్ప సైనిక ఏర్పాట్ల వలన కలిగిన క్లిష్టదశ ముగింపుకు వచ్చుచున్నది. త్వరలో దానినుండి మనము తప్పించుకొనగలము." ఒక్క ఫ్లాండర్సులో తప్ప తక్కిన అన్నిచోట్ల పరిస్థితి సామాన్యంగా స్థిరపడినది. ఆ ఫ్లాండర్సులో అతి ఘోరమైన, దౌర్జన్యపూరితమైన క్లిష్టత ఏర్పడినది. జర్మనులు తమ ప్రయత్నము లన్నింటిని ఛానేలు కోస్తావైపునచేయుచు, తమ యంత్రసైన్యబలముతో ఫ్లాండర్సులో కూర్చినట్లు కనబడుచున్నది" అని ఆయన చెప్పుచున్నాడు. (రూటరు)

ఆస్ట్రియాలో సైనిక సమీకరణము

పారిస్, మే 26.—

ఆస్ట్రియాలో 40 నుండి 60 సంవత్సరములవయస్సుగల వారందరు సేనలో చేరవలయునని ఉత్తరువులు ప్రకటింపబడినట్లు సరిహద్దులనుండివచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది. పట్టికపు సర్వీసులలోనున్నవారిని యుద్ధమునకుపంపి వారి స్థానములందు పని చేయుటకు స్త్రీలను నియమించుటకై తగు ఏర్పాటులు గావింపబడుచున్నవి. ఆస్ట్రియాలో ఆహారపదార్థముల కొరత తీవ్రముగనున్నట్లుగూడ తెలియుచున్నది.

అమెరికా రెడ్‌క్రాస్ సంఘపువిరాళము

వాషింగటను, మే 26:—

విదేశములనుండి బ్రిటనుకువచ్చిన అనాథుల సహాయార్థమై అమెరికా రెడ్‌క్రాస్ సంఘమువారు బ్రిటిష్ రెడ్‌క్రాస్ సంఘమునకు లక్షడాలర్లు విరాళముపంపిరి.

కార్యవర్గపుతీర్మానములు

లండను, మే 25:—

నేటిదినము జరిగిన ట్రేడుయూనియనుల కార్యవర్గసమావేశములో యుద్ధమున విజయము గాంచుటకై దేశసంపదను కేంద్రీకరించి వినియోగించుటకు ప్రభుత్వమువారు అనుసరింపతలచిన విధానమును ఆమోదించుచు ఒక తీర్మానము గావింపబడెను. స్వాతంత్ర్యసంరక్షణ కార్యమున తమప్రాణములకు ధారపోసిన బ్రిటను సైనికులను నావికులను వైమానికులను అభినందించుచు విజయము కలుగునందుకు పోరాటము సాగించుటకు సిద్ధముగనున్నట్లు మరియొక తీర్మానము గావింపబడెను.

ఈ సమావేశములో ప్రభుత్వపు కార్యవిధానమును కార్మికశాఖమంత్రి బెవిను గారు వివరించిరి.

నాజీజైళ్లలో ఖైదీలకడగండ్లు

చలివల్ల పెక్కుమంది మరణించుట

తప్పించుకొనివచ్చిన పోలాండుఖైదీలకథనము

క్వెట్టా, మే 25:—

జర్మనిసేనలు రష్యాగూనేనలు పోలాండును స్వాధీనపరచుకొనిన పిమ్మట జర్మని కారాగృహములలో కొంతకాలము ఖైదీలుగనుండి తప్పించుకొనిపారిపోయిన నలుగురు పోలాండుఖైదీలు నేటిదినము క్వెట్టాచేరిరి. అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి ప్రశ్నింప నాజీజెయిళ్లలో అనుభవించిన ఇబ్బందులనుగురించి వారిట్లుచెప్పిరి.

నాజీజైళ్లలో ఖైదీలు ఘోరమగుబాధల ననుభవించుచున్నారు. యుద్ధమున పట్టుబడినఖైదీలను కారాగృహాధికారులు కేవలము పశువులవలె చూచుచున్నారు. ఖైదీలకు కొన్ని దినములపాటు ఆహారమివ్వబడుట లేదు. ఆ ఇచ్చు ఆహారము కూడ తినుటకు ఎంతమాత్రము యోగ్యమైనది కాదు. ఖైదీలకు తగు ఉడుపులు లేనందున పెక్కుమంది చలివల్ల మరణించుచున్నారు. కారాగృహాధికారులు ఖైదీలచే రాత్రింబవళ్లు పనులు చేయించుచున్నారు.

బ్రిటను నావలకు నష్టము

జర్మని ప్రకటనలు కేవలము అతిశయోక్తులు

లండను, మే 25:—

బ్రిటను నావలకు కలుగుచున్న నష్టము విషయమై జర్మని అధికారులు గావించుచున్న ప్రకటనలు కేవలము అతిశయోక్తులని రూటరు తెలుపుచున్నాడు. నార్వేకు ప్రాంత్యమున నిన్నటిదినము కొన్ని బ్రిటిష్ క్రూయిజర్లు, డిస్ట్రాయర్లు, ఒక యుద్ధనావ, విమానములను తీసికొనిపోవునావ కొన్ని వర్తకనావలు నుంచివేయబడినట్లు జర్మని అధికారులు ప్రకటించిరి. ఈవార్త జర్మనులఊహాప్రపంచమునకు సంబంధించినదనియు, బ్రిటను నావల కింతటి నష్టము కలుగలేదనియు బ్రిటిష్ అధికారులు చెప్పుచున్నట్లు రూటరు తెలుపుచున్నాడు.

బెల్జియం హాలండులకు తంతివార్తలు

అంగీకరింపబడవని అధికారుల ప్రకటన

మద్రాసు, మే 25:—

బెల్జియం హాలండు లక్జెంబర్గు దేశములకు తంతివార్తలు అంగీకరింపబడవని సెంట్రలుటెలిగ్రాఫు ఆఫీసు సూపరింటెండెంటుగారు ఒక ప్రకటన గావించిరి.

బ్రిటను సంరక్షణ

ప్రత్యేకదళము లేర్పరుపబడుట

లండను, మే 25:—

బ్రిటను సంరక్షణకై ప్రత్యేకముగ కొన్ని దళములు ఏర్పరుపబడునని యుద్ధశాఖాధికారులొక ప్రకటన గావించిరి. 18 నుండలు 19½ సంవత్సరముల వయస్సునందున్నవారు మాత్రమే ఈ దళములయందు చేరవచ్చును. ఈ దళములయందున్నవారికి 20 సంవత్సరముల వయస్సు రాగానే వారు సైనికదళములకు మార్చబడెదరు. యుద్ధసామగ్రి నుత్పత్తిచేయు పరిశ్రమలయందు పనిచేయువారు తమ పనులను వదలి ఈ దళమునందు చేర ప్రయత్నింపకూడదని యుద్ధశాఖాధికారులు సూచించుచున్నారు.

హిట్లరును అణగద్రొక్కవలెను

రిపబ్లికనుపక్షపునాయకుని ప్రకటన

న్యూయార్కు, మే 25:—

రిపబ్లికను పక్షమునకు చేరిన రాబర్టుటేలు గారు నేటిదినము న్యూయార్కులో ఉపన్యసించుచు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

నేటిదినము ఫ్రాన్సు యుద్ధరంగములకు మనము 10 వేలవిమానములను పంపిన 10 లక్షల మంది అమెరికాపౌరుల ప్రాణములను రక్షించిన వారమగుదుము. అమెరికా దేశమునకు విపత్తు ఏర్పడకూడదనిన సాధ్యమైనంతత్వరలో ఏవిధముగనైనను హిట్లరును అణగద్రొక్కుట అవసరము.

బ్రిటనులో ఒక మహమ్మదీయ విద్యార్థి మరణము

లండను, మే 25.—

ఆక్సుఫర్డు వాడ్‌హాం కళాశాలలో ఉన్నత విద్య నభ్యసించుచున్న లాహోరు వాస్తవ్యుడు అలిబషీరుగారు చార్వెలు నదిపై ఒక చిన్న పడవపై పోవుచుండ పడవ తలక్రిందు లగుటచే నీటిలో పడి మరణించిరి. ఒడ్డునయున్న ఒక బ్రిటిష్ విద్యార్థి అలిబషీరుగారిని సంరక్షింప ప్రయత్నించిరిగాని లాభము లేకపోయినది.

సమీప ప్రాచ్య సంరక్షణము

టర్కీ సేనాని మిత్రమండలి సైనికాధికారులతో సంప్రదించుట

ఇస్తాంబుల్, మే 25:—

కడచినవారము బీరటుకువెళ్లిన టర్కీ సేనాని జెనరలు చాక్‌మాక్ గారు సమీప ప్రాచ్యదేశమందలి మిత్రమండలి సైనికాధికారులతో సంభాషణలు జరిపి నేటిదినము అంకారకు తిరిగి వచ్చిరి.

టర్కీ సిరియా సరిహద్దుల సంరక్షణ విషయమై మిత్రమండలి సైనికాధికారులతో సంప్రదింపులుజరుప టర్కీ సైనిక విదేశాంగశాఖల ప్రతినిధులు నేటిదినము అంకారనుండి బీరటుకు ప్రయాణమైరి.

రాజు, ప్రధాని బెల్జియంలోనేయున్నారు

ప్యారిసు, మే 25:—

బెల్జియం రాజు లియొపాల్డుగారు బెల్జియం నందేయుండి సైనికాధికారి ధర్మములను నిర్వర్తించుచున్నారనియు, ప్రధానమంత్రి పీర్లటుగారుకూడ బెల్జియంలోనే యున్నారనియు కొన్ని సర్వీసుల నేర్పాటుచేయుటకై బెల్జియం మంత్రులు కొందరు పారిసుకు వచ్చియున్నారని ఒక ప్రకటన గావింపబడినది.

ఇటలీనావ న్యూయార్కు వదలుట

న్యూయార్కు, మే 25:—

కాంటిడి డిసోలియ అను ఇటలీనావ ఇంతకుముందే నిర్ణయింపబడిన కార్యక్రమమునుసరించి నేటిదినము న్యూయార్కు లేవుచుండి ఇటలీ ప్రయాణమైనది.

జాబులు రానందువల్ల మరణించిరని తలవకూడదు

లండను, మే 25:—

యుద్ధము తీవ్రముగ సాగుచుండుటచే ఫ్రాన్సులో యుద్ధమునందు పాల్గొనుచున్న సైనికులు పూర్వమువలె తరుచుగ తమ బంధువులకు జాబులు వ్రాయజాలకున్నారనియు, జాబులు వ్రాయనందువల్ల సేనయందున్న తమ బంధువులు మరణించిరనిగాని గాయపడిరని గాని తలచుట తప్పని యుద్ధశాఖవారొక ప్రకటన గావించిరి.

విదేశీయుల వేలిముద్రలను తీసికొన అమెరికా నిర్ణయము

వాషింగటను, మే 25:—

అమెరికాలోనున్న విదేశీయుల వేలిముద్రలను నిర్బంధముగ తీసికొనుటకై ప్రభుత్వమువారు తయారుచేసినబిల్లును సెనేటుసభ స్థాయిసంఘమువారు ఆమోదించిరి. అమెరికాలోని నాజీల కుట్రలను నిరోధించుటకై ప్రభుత్వమువారీబిల్లును ప్రవేశపెట్టిరని ఊహింపబడుచున్నది.

మేరిరాణి జన్మదినము

లండను, మే 25:—

రేపటిదినము మేరిరాణిగారి 73-వ జన్మదినము. యుద్ధము ప్రారంభమైనది మొదలు రాణిగారు పశ్చిమ ఇంగ్లండులో ఒక గ్రామములో నివాసమేర్పరచుకొనియుండిరి. ఈ గ్రామమునందే రాణిగారి జన్మదినోత్సవములు జరుపబడును.

ఉడ్డాంసింగు విచారణ వాయిదా వేయబడుట

లండను, మే 25:—

సర్ మైకెలు ఒడ్వయరును తుపాకితోకాల్చి చంపిన ఉడ్డాంసింగు కేసువిచారణ మరి పెమను వరకు వాయిదా వేయబడినది.

రెండు హాలండు సబ్‌మరైనులు బ్రిటనుచేరుట

లండను, మే 25:—

రాటరుడాంలో కొత్తగ నిర్మింపబడిన రెండు హాలండుసబ్‌మరైనులు జర్మనివారి గనులున్న సముద్రభాగములను దాటి బ్రిటను రేవు చేరినట్లు ఒక అధికారప్రకటన గావింపబడినది.

లక్నో జిల్లా సత్యాగ్రహుల సభ

సాక్సీనాగారు అంతర్జాతీయ పరిస్థితుల వివరించుట

లక్నో, మే 26:—

నిన్న బాబు మోహన్‌లాల్ సాక్సీనాగారి అధ్యక్షతను జిల్లాసత్యాగ్రహులసభ జరిగినది. ఆయన అంతర్జాతీయ పరిస్థితులను, వాని అంతరార్థమును చాలామారము వివరించి చెప్పిరి.

ఇంతవరకు 166 మంది సత్యాగ్రహులు చేరారు. ఇందు 8 మంది మహమ్మదీయులు. వారిలో ఒక స్త్రీ గూడా ఉంది. ఇవ్వాళ సత్యాగ్రహులు ప్లీడరుగజాల నూలన్ను సమర్పించారు. ఇంతవరకు జిల్లాసత్యాగ్రహసంఘం 36 సేర గజాల నూలును వసూలు చేసింది. (అ. ప్రె.)

సర్ సికిందర్ హయతుఖాన్

లాహోరు, మే 26:—

పంజాబు ప్రధానమంత్రి సర్ సికిందరు హయతుఖానుగారు సిమ్లానుంచి యీ వుదయం యిక్కడికివచ్చారు. తిరిగిసాయంత్రం సిమ్లాకుపోయెదరు. (అ. ప్రె.)

సంస్థానాలు - స్వపరిపాలన

సంస్థానాధిపతులు కాలప్రభావాన్ని గుర్తించాలి

జయపూరు ప్రజామండలిసభలో బజాజ్‌గారి ఉద్బోధ

జయిపూర్, మే 25:—

జయపూరు రాజ్య ప్రజామండలియొక్క ద్వితీయ వార్షిక సమావేశం నేడు జమ్నాలాల్ బజాజ్‌గారి అధ్యక్షతక్రింద జరిగింది. గాంధీగారు సభకు సందేశం అంపుతూ ఖద్దరు ఉద్యమాభివృద్ధిని ఆశించారు. ఆసఫ్ అలీ, పురుషోత్తందాసుటాండన్, ఠక్కరు ప్రభృతులుకూడా సందేశ లంపారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు హీరాలాలుశాస్త్రిగారు మాట్లాడుతూ రాష్ట్రపరిపాలనతో ప్రజలెక్కడు సంబంధం కలిగించుకోవలసిన అవసరం వివరించారు.

శ్రీ జమ్నాలాల్ బజాజ్‌గారు మాట్లాడుతూ గడచిన సంవత్సరాల్లో భారతదేశంలో కలిగిన అభివృద్ధినిబట్టి, స్వదేశ సంస్థానాల్లో బాధ్యతాయుత స్వపరిపాలనాభ్యుదయాన్ని అరికట్టటం హాస్యమైనపని కాదన్నారు-కొంతే ప్రజాప్రభుత్వం, రాచకీయపరిజ్ఞానం ఏర్పడిన జయపూరులో స్వపరిపాలన త్వరలో సిద్ధించక తప్పదు. మనకిప్పుడు కావలసింది స్వపరిపాలనాసారం కాని ఛాయకాదు. పరిపాలనాధికారం ప్రజలకు చెందింది. అందుచేత ఆ అధికారం ఒక్కవ్యక్తి చేతుల్లో వుండరాదు. ఇదే బాధ్యతాయుతప్రభుత్వంయొక్క సారం.

జయపూరులో ఏర్పరుపబడిన సలహా సంఘ నిర్మాణం ప్రహసనంలాంటిది. ఆ సంఘ నిర్మాణంగాని, ఎన్నికవిధానంగాని క్రమమైందికాదు. ఆ సంఘాలకు హక్కులు కూడా లేవు. జయపూరులో శాసనసభ ఏర్పడాలి. ఆ సభకు ప్రజాస్వామిక పద్ధతులపైన ఎన్నికలు జరగాలి. ఆసభకు కొన్ని అధికారాలుండాలి.

జయపూరు సంస్థానంవారు తమప్రజలు పరిపాలనాసామర్థ్యాన్ని ప్రకటించటానికి అవకాశం కలగచేయాలి. 20 సంవత్సరాలనుంచి సంస్థానం వారవలం బిస్తూన్న పద్ధతులవల్ల సంస్థానంలో ఉన్నతాధికారంలో వుండే జయపూరునివాసులు కనీసం యిద్దరైనా లేకున్నారు.

సంస్థానంయొక్క విద్యావిధానంలో మార్పు అవసరం. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఖద్దరు ధరిస్తే అధికారులు సహించటం లేదు. సంస్థానం వారి అనుమతిలేకుండా కొత్తగా ఒకపాఠశాలను ప్రారంభించటానికి వీలు లేదు ఇంకా అనేక నిర్బంధాలు, నియమాలున్నవి. ప్రజామండలి లోకుల మతవిషక్షతలు లేవు. ప్రజలందరికీ కావలసిన సంస్థ. ప్రజలీ సంస్థను కాపాడాలి. సంస్థానంవారు కాలప్రభావాన్ని గుర్తించి ప్రజలయెడ ఔదార్యంతో వర్తించాలి." అన్నారు.

జయపూరు, మే 25:—

జయపూరు ప్రజామండలి ద్వితీయ వార్షిక సమావేశము సేన్ జమ్నాలాల్ బజాజుగారి నాయకత్వమున నేడు ప్రారంభమయ్యెను. గాంధీమున్నగు నాయకులు సభ జయప్రదముగా జరుగుగాక యని సందేశములంపిరి. పరిపాలనలో ప్రజలకు యెక్కువసంబంధ ముండవలెనని ఆహ్వాన సంఘాధ్యక్షుడు చెప్పెను. ప్రజలును, పాలకులును అన్యోన్యము తోడ్పడుచో సంస్థానమునకు అభివృద్ధి కలుగునని ఆయన చెప్పెను.

నేడు ప్రజామండలి విషయనిర్ణయసభలో బహిరంగసభలో చర్చింపదగిన తీర్మానములు విచారింపబడెను. ప్రజామండలిసభ్యులు ఖద్దరు తప్పకుండా ధరింపవలెను తీర్మానము సభలో ఆమోదింపబడెను.

అంతకుపూర్వము జనరల్ కమిటీ సమావేశమై జనరల్ కమిటీసభ్యులు 115, వర్కింగ్ కమిటీసభ్యులు 15 గా నుండవలెనని తీర్మానించిరి. (అ. ప్రె.)

పంజాబు స్పీకరుకు కారుప్రమాదం

లాహోరు, మే 26:—

పంజాబు అసెంబ్లీ స్పీకరు సర్ షాహబుద్దీన్ గారి మోటారుకారు నిన్నసాయంత్రం ఒకలారీతో ఢీకొన్నది. కారుమాత్రం చాలాభాగం చెడిపోయింది. స్పీకరుగారు దైవవశాత్తు ప్రమాదం తప్పించుకున్నారు.

కాట్సేబిలు నెత్తికొనిపోవుట

లక్నో, మే 26:—

ట్రాఫికు కాట్సేబిలు కార్ నంబరు నుద్దు వ్రాసుకొన్నా డనికారణంచేత కార్ డ్రైవరు కొంతదూరం పోయి వెనకకువచ్చి ఆ కాట్సేబిలును కారులో వేసుకొని యెత్తుకొనిపోయినాడని, అతనిడైరీని చించివేసాడని తెలుస్తున్నది. (అ. ప్రె.)

నాగపూరులో బాంబు ప్రేలుట

ముగ్గురు అరెస్టుచేయబడిరి

నాగపూరు మే 25— నాగపూరు రైల్వే స్టేషను సమీపంలో ఒక నాటు బాంబు పడి ప్రేలింది. అప్పుడే అక్కడ వున్న ముగ్గురను పోలీసువారు అరెస్టుచేశారు. వారు బెంగాలీవారని అంటున్నారు. బాంబు ప్రేలటం వల్ల ఇద్దరికి కొద్దిగా గాయాలు తగిలినవి. అందులో ఒక స్త్రీని ఆస్పత్రిలో చేర్చారు. పోలీసువారు విచారణ చేస్తున్నారు.

స్వరాజ్యసంరంభం వదలలేము

ప్రజల్లో ఐకమత్యావశ్యకత

లాహోరులో నెహ్రూప్రసంగం

లాహోరు, మే 25:—

నేటిసాయంత్రం బ్రాడ్‌లాహాలులో జవహర్‌లాల్ నెహ్రూగారు విద్యార్థులకు ఉపన్యాసం చేస్తుండగా సభలో అల్లరి జరిగింది. టికెట్లద్వారా సభకు ప్రవేశం ఏర్పాటుచేశారు. కొందరువిద్యార్థులు బలవంతంగా సభాభవనంలో ప్రవేశింపతలపడ్డారు. తలుపులు పడదోసుకొని కిటికీతలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి, అక్కడ అల్లరిచేయటానికి సిద్ధమైనారు. అరగంటవరకు నానా అల్లరి, హంగామా జరిగింది. చివరకెలాఅయితేనేం జవహర్‌లాల్‌గారు శాంతిని నెలకొల్పకలిగారు. కొద్దిమందికేకో స్వల్పమైన గాయాలు తగిలినవన్నారు. అటుతర్వాత నెహ్రూగారు సుమారు గంటసేపు అంతర్జాతీయ వ్యవహారాలపైన మాట్లాడారు. నాజీల దురాక్రమణను ఖండించారు. ఐనా, కాంగ్రెసు బ్రిటిషుప్రభుత్వానికీ యుద్ధంలో తోడ్పడలేదన్నారు. ఈ సందిగ్ధస్థితిలో బ్రిటిషు ప్రభుత్వాన్ని యిరుకులోపెట్టి యిబ్బంది పెట్టడం కాంగ్రెసు వుద్దేశంకాదు. అయినా, కాంగ్రెసు స్వతంత్ర సంరంభం వదులుకోలేదు. దేశం సిద్ధం అయినప్పుడే సత్యాగ్రహం ప్రారంభించబడుతుంది. బ్రిటిషువారి దేశంనుంచి మాయమైపోగానే మనకు స్వాతంత్ర్యం వస్తుందనుకోటం పట్టిభ్రమ. దేశంలో ఐకమత్యం వుంటేనేగాని ఆ స్వాతంత్ర్యాన్ని మనం నిలుపుకోలేము. అందుచేత ఐకమత్యానికోసరం అంతా పాటుబడాలి.

బెల్జియం, హాలెండు, మొదలైన తటస్థ రాజ్యాల ఆక్రమణను గురించి మాట్లాడుతూ, చిన్నచిన్న రాజ్యాలు ఒక సంఘంగా కలిసివుండే ఏర్పాటేదైనాచేస్తే, అన్నీ చేరి తమ దేశాలు సంరక్షించుకోటానికి వీలుంటుంది అన్నారు.

నేటిరాత్రి నెహ్రూగారు పెషావరుకు బయలుదేరి వెళ్లారు. అక్కడ నాలుగురోజులుండి, కాశ్మీరుకు వెళ్లుతారు.

మైసూరు కాంగ్రెసు

జిల్లాబోర్డుల కాంగ్రెస్‌సభ్యుల మహాసభ

కె. టి. భాష్యంగారి ఉద్బోధము

నంజనగడము, మే 26:—

'సర్వదా ఖద్దరు ధరింపుడు. మనోవాక్కాయ కార్యములందు సత్యము, అహింస అవలంబింపుడు. లీడరుకు సేవచేయుడు, కాంగ్రెసుకు విధేయులై యుండుడు' అని జిల్లాబోర్డుల ఎన్నికలలో విజయమందిన కాంగ్రెస్ సభ్యులకస్వేచ్ఛనునందు మైసూరు స్టేటుకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కే. టి. భాష్యంగారు చెప్పిరి.

జిల్లాబోర్డు ఎన్నికలలో మైసూరు కాంగ్రెసువారు 133 అభ్యర్థులను నిలుపగా వారిలో 119 మంది విజయమందుట ప్రజలకు కాంగ్రెసునందుగల భక్తిని వేనోళ్ల చాటుచుండెనని ఆయన చెప్పెను. ఎన్నికలలో ప్రభుత్వోద్యోగులు కాంగ్రెసువారికి వ్యతిరేకముగా పనిచేయుటకు ఆయన తీవ్రమగు ఆక్షేపమును తెలిపెను. కుల, మత విభేదములు లేక అభ్యర్థులెన్నుకొనబడుటవలన ప్రజలదృక్పథము జాతీయముగానుండినట్లు స్పష్టమయ్యెను. ఈవిషయములవలన ప్రజలు బాధ్యతాయుత ప్రభుత్వమునకు తెగియున్నట్లు స్పష్టమగుచుండెననియు, కాంగ్రెసుపైప్రజలకు అభిమానము మెండుగా నుండెనని స్పష్టమగుచుండెననియు ఆయన చెప్పెను. మైసూరుకాంగ్రెసు బాధ్యతాయుత ప్రభుత్వమునకు ప్రయత్నించుచున్నది. ప్రజలకు సేవచేయ కంకణము కట్టుకొనియున్నది. ఇట్టిసంస్థకు ప్రజలు తోడ్పడవలెనని ఆయనకోరెను.

ఎసెంబ్లీ కౌన్సిలుఎన్నికలు

మహాత్ముని సలహా ననుసరించి కౌన్సిలు, ఎసెంబ్లీ ఎన్నికలలో మైసూరు కాంగ్రెసువారు పోటీచేయుదురని ఆయనచెప్పెను: మహాత్ముని సలహా మైసూరు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి యిష్టముగానుండెను. ఇట్టనుటవలన తాము సంస్కరణల నంగీకరించినట్లుగాదు. వానిని అమలుచేయ నంగీకరించినట్లునుగాదు. ఎన్నికలకు నిలిచి యెప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటి కట్లు చేయుట తమ ఉద్దేశ్యము. చాల నాయకులు ప్రస్తుత సమయమున చెరసాలలలో నుండిరి. లేదా వారిపై నియమములు విధింపబడెను. 1940 ఇంలో మైసూరు ఆక్టులో కఠిన నియమములుండెను. కమ్యూనేటివ్ వోటింగుపద్ధతిగూడ కాంగ్రెసుకు ప్రతిబంధకముగా నుండెను. ఐనను ప్రజలు తమయందు నున్నంతకాలము తాము నిరుత్సాహపడనవసరము లేదని ఆయన చెప్పెను.

కాంగ్రెసుసభ్యులు ప్రజలకు సేవచేసి, గ్రామముల పారిశుద్ధ్యము, ఆర్థికస్థితి, విద్య అభివృద్ధి పరుపవలెనని ఆయన కోరెను. కాంగ్రెస్ నిర్మాణకార్యక్రమమును వారు తీవ్రముగా కొనసాగింపవలెనని ఆయన ఉద్బోధించెను. ఖద్దరు, హరిజనసేవ అత్యవసరము. ప్రజలు బాధ్యతాయుతప్రభుత్వమునకై తీవ్రముగా ప్రయత్నింపవలెనని ఆయన ఉద్బోధించెను. (అ. ప్రె.)

స్థానికవార్తలు

నేటి ఎండవేడిమి

అత్యధికోష్ణం	101.3 డిగ్రీలు
అల్పోష్ణం	83.2 డిగ్రీలు

మేయరు సత్యమూర్తిగారు

చెన్నపురి మే 26.—మేయరు యస్. సత్యమూర్తిగారు రేపు ఉదయం బెంగళూరు వెళ్లుతున్నారు. అక్కడ ఒక నెలరోజు లుంటారు.

"త్రాగటానికి నీళ్లులేవు"

అహమ్మదాబాదు అద్దెకొంపల్లో అగచాట్లు

అహమదాబాదు, మే 25:—

అహమదాబాదులో అద్దెయిండ్లల్లో నివసించే ప్రజలకు త్రాగటానికి మంచినీళ్లు దొరకక అల్లాడుతున్నారు. ఈ విషయంలో తమ యిబ్బందులు తొలిగేట్టు ప్రయత్నించవలసిందని గాంధి మహాత్ముడికి విన్నవించుకున్నారు. స్థానిక సంఘం వారు తమ కోరికలు తీర్చనిపక్షంలో పురపాలక సంఘంపైన సత్యాగ్రహం చేయటానికికూడా నిర్ణయం చేసుకున్నారు.

బొంబయిలో జర్మనుల అరెస్టు

బొంబయి మే 25—బొంబాయి పోలీసువారు నేడు నగరంలో వుండే జర్మనులను 27 మందిని అరెస్టుచేశారు. వీరిలో చాలామంది డార్జిలింగు కమిషన్ తర్వాత విచారణ విడుదలైనవారు.

ఆటగాండ్లందరూ యుద్ధంలో చేరాలి

లక్నో, మే 25:—

భారతదేశంలోవుండే ఆటగాండ్లు యావన్మందీ యుద్ధంలోచేరి మిత్రమండలికి సహాయపడి స్వతంత్రతను, ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలి అని మహమదాబాదు మహారాజకుమార్‌గారు విన్నపం చేస్తున్నారు

కడపటివార్తలు

జర్మనుదాడి అరికట్టుట

పారిసు, మే 26:—

'లీపెటిటు పారిసను'లో యం. ఛారల్సు మారిసు యిట్లు వ్రాయుచున్నారు:—

"జర్మనుదాడి అన్నిప్రాంతములను అరికట్టబడినది. అయితే యింకా యెంతో లేవలసి ఉన్నది. కిందటి బుధవారంనుంచి నిజంగా ఒక మార్పుమాత్రం వచ్చింది."

యం. లియానుబ్లం 'లీ పాపులెరు'లో యిట్లు వ్రాయుచున్నారు:—

"శత్రుస్కంధములందు మిత్రమండలి మంచి శక్తిమంతములైన సైన్యములను సమకూర్చెను. ఒకటి చెక్కుచెదరకుండా ఉంది. రెండోది యిప్పుడే యుద్ధానికి చక్కగా సిద్ధంగా ఉన్నది. నేడు విజయము వారిచేతులలో సిద్ధసాధ్యముగనున్నది."

బీహారు ప్రభుత్వ ప్రకటన

రాంచీ, మే 26:—

రాష్ట్రీయశాసనసభల సభ్యులకు ఉద్యోగులకు జీతములను అలవెన్సులను జూను నెలాఖరువరకు మాత్రమీయబడునని బీహారు గవర్నరుగారు ప్రకటించిరి. (అ. ప్రె)

భూకంపనష్టం

లైమా, మే 26—

భూకంపంవల్ల రెండువందలమంది చనిపోయిరని, 5 వేలమందికి గాయములు తగిలెనని తెలియుచున్నది. రెండువేల యిండ్లు నాశనమైనవి. (రూటరు)

ప్రార్థనలు

సిమ్లా, మే 26:—

ఈఉదయం క్రైస్తవచర్చిలో రాజుగారికి, రాజకుటుంబమునకు, ప్రధానమంత్రికి, వారి మంత్రివర్గమునకు, సైన్యమునకు, నౌకాశాఖకు, వాయు విమానదళమునకు వైస్రాయి మంత్రివర్గమునకు మిత్రమండలికి విజయము చేకూరవలెనని ప్రార్థనలు చేసినపుడు వైస్రాయిగారువచ్చి యుండిరి. ఇట్లే యితర చర్చిలలోను, హిందూదేవాలయములలోను, గురుద్వారములందును, మసీదులలోను ప్రార్థనలు జరిగెను.

నాసీపూరు, మే 26:—

రఘునాథజీ దేవాలయములో నిచట మిత్రమండలి విజయమునకై మహంతాధ్వగవాందాసు బారాఅఖాడాలో ప్రజలు ప్రార్థనలు జరిపిరి.

ములాజారు, మే 26:—

ములాజారు దేవాలయంలో టాగూరు మహారాజారికపై బ్రిటిషువిజయమునకై పండితులు ప్రార్థనల జరిపిరి.

ప్రతిష్టంభన పోయేదెట్లా?

అతుకుబొతుకు ఒడంబడిక పనికిరాదు

"మేమేమీ బేరమాడం"

పండిత జవహరలాలుగారి ప్రకటన

లాహోరు, మే 24:—

"జర్మనీవారుగాని మరివక దేశంవారుగాని వెంటనే మన దేశంమీదికి యుద్ధానికి రావడానికి అవకాశంలేదుగాని భారత ప్రభుత్వం బలహీనమైతే దేశంలో చాలా అల్లరులు మాత్రం జరుగుతాయి. ప్రస్తుత స్థితిలో ఇండియాలో శాంతిని నిలవబెట్టడానికి కాంగ్రెసువారు దొరతనంవారికి సహాయం చెయ్యవలెనని కొంతమంది పత్రికలలో వ్రాస్తున్నారు. తాత్కాలికదళాలో దేశంలో శాంతి కలగవలెననిన్నీ అల్లరులు కలగకూడదనిన్నీ కాంగ్రెసువారు మొదటినుంచీ కోరుతూనే వున్నారుగాని ఇండియాలో బ్రిటిషువారి అధికారమును స్థిరపరచే నిమిత్తం వారికి సహాయం చెయ్యడానికి కాంగ్రెసువారంగీకరించరు. దేశంలో అల్లరులు కలగకుండా చెయ్యడానికి కాంగ్రెసువారు యితర పక్షాలతో కలసి తమ పద్ధతి ప్రకారం పనిచేస్తారు. దేశంలో అనేక కోట్లమంది ప్రజలు కాంగ్రెసులో సభ్యులుగా వున్నారు. వారి నైతికబలమే కాంగ్రెసుకు ముఖ్యమైన ఆధారం. దేశంలో కాంగ్రెసుపట్ల సానుభూతి కలవారింకా చాలా హెచ్చుగుండే వున్నారు. కాంగ్రెసువారేవిషయంలోనైనా బ్రిటిషు సామ్రాజ్యవాదులకు సహాయం చేసినట్టయితే దేశంలో కాంగ్రెసు కిపుడున్న బలం పూర్తిగా తగ్గిపోతుంది. కాబట్టి దేశములో శాంతిక్రమాలను నిలబెట్టే విషయములో కూడా కాంగ్రెసువారు సామ్రాజ్యవాదులకు సహాయము చెయ్యడానికి వీలులేదు. భారత స్వరాజ్యమును కోరే అన్ని పార్టీలవారితోను కలిసి కాంగ్రెసువారు దేశశాంతికోసము ప్రయత్నించవలసి వుంటుంది. ఆలాగు చేసిన కొంతకాలంవరకు దేశములో అల్లరులు జరుగుతూనే వుంటాయి. కాని చివరకు భారతీయులకు సహజమైన సద్భావము వల్లను ప్రజలలో చాలా అధికమైన అయికమత్యంవల్లను దేశములో శాంతి యేర్పడుతుందనే గట్టినమ్మకం నాకువుంది. ఏదియేలాగువున్నా ముందెన్నడో దేశంలో అల్లరులు జరుగుతాయని మనం భయపడగూడదు. ఎటువంటి కష్టాలు వచ్చినా ధైర్యంతోను స్థిరచిత్తంతోను వాటి నెదుర్కోవడానికి మనము సిద్ధంగా వుండాలి.

సత్యాగ్రహ సాధ్యత

కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించవలెనన్నపక్షి రామనం రాంఘరు కాంగ్రెసుమహాసభలో ఆమోదించబడినతరువాత మనదేశంలోను, ప్రపంచంలోనుకూడా పరిస్థితులు చాలా మారిపోయాయి. దీనినిసరించి ఆ మహాసభవారు గాంధిమహాత్ముడికి సర్వాధికారం యిచ్చారు. తగిన కాలమును పద్ధతిని మహాత్ముడే నిర్ణయిస్తాడు. మహాత్ముడెప్పుడు యేరీతిగా దానిని ప్రారంభిస్తాడో యెవరూ చెప్పలేరు.

"ప్రస్తుతం యూరపులో జరుగుతున్న యుద్ధం బ్రిటిషువారికి చాలా ప్రతికూలంగానే వుంటూవుంది గనక యిటువంటిస్థితిలో సత్యాగ్రహమును ప్రారంభించడం ఔదార్యమును సూచించదు మిక్కిలి అల్పత్వమునే సూచిస్తుంది గనక ప్రస్తుత సమయంలో కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించగూడదు అని నేనీ మధ్యలక్నోలో సంయుక్తరాష్ట్రాల కాంగ్రెసు సంఘసభలో చెప్పాను. ప్రస్తుతంలో సత్యాగ్రహమును ప్రారంభించగూడదని నేను చెప్పానేగాని యెప్పుడు కూడా సత్యాగ్రహమును ప్రారంభించగూడదని నేను చెప్పలేదు. రోజురోజుకుస్థితిగతులు మారిపోతున్నాయి. తన శత్రువునకు అపాయమును చిక్కులను కలిగించే యేపనినిగాని బుద్ధిపూర్వకంగా చేయడానికి గాంధిమహాత్ముడెన్నడూ అంగీకరించడు. మరం చేసే ప్రయత్నంవల్ల గొప్పగొప్ప ఫలితాలు కలగుతాయి గనక యిటువంటి విపరీతపరిస్థితులలో తొందరపడి యే పనిని చెయ్యగూడదు. శత్రువు ఆపదలో వున్నప్పుడు అతనికి నష్టకరమైన యే పనిని మహాత్ముడు చేయడు కాని భారతదేశగౌరవమును నిలవబెట్టవలసివచ్చినప్పుడున్ను, అసాధారణ పరిస్థితులు కలిగినప్పుడున్ను అనగా విధిలేని సందర్భాలలో తాను చేసేపనివల్ల తనశత్రువుకు చిక్కులు వస్తాయని తెలిసినప్పటికి అటువంటి పనిని చెయ్యడానికి మహాత్ముడు వెనుదీయడు. గనుక యుద్ధం ముగిసేవరకు గాంధిమహాత్ముడు సత్యాగ్రహమును ప్రారంభించడని యెవరూ భావించగూడదు. ఇండియాలో బ్రిటిషు దొరతనంవారు రవలంబించే పద్ధతులు కార్యాలు పిటితోనేగాని యుద్ధంతో సత్యాగ్రహానికి కేమీ సంబంధంలేదు. రాంఘరులో చేయబడిన సత్యాగ్రహ తీర్మానం స్పష్టగా నేవుంది. ఆ తీర్మానం జరిగిన తరువాత భారతస్వరాజ్యం విషయంలో ఇండియా దొరతనంవారి అభిప్రాయం మేమీ మారలేదు. ఇంకేమూలో యిప్పుడున్నస్థితి యీలాగే చాలాకాలంవరకూ వుండడానికి కాంగ్రెసువారంగీకరించరు. ప్రపంచంలోను, దేశంలోను తగినపరిస్థితులు యేర్పడితేగాని సత్యాగ్రహమును ప్రారంభించడానికి వీల్లేదు. మూడువారములు వారాలలోపలనే చాలా ముఖ్యమైన మార్పులు జరుగుతాయి. ప్రస్తుతస్థితిలో కూడా దొరతనంవారికి. కాంగ్రెసువారికి సమాధానం కుదురుతుందనే నమ్మకం నాకులేదు. కాంగ్రెసువారు మళ్లీ మంత్రిపదవులను యేర్పరచరు. కాంగ్రెసువారు యుద్ధంలో దొరతనంవారికి సహాయం చెయ్యరు. పెంటరులో తాత్కాలికమైన ఒడంబడిక లేవి జరగవు.

ఇంపిరియలిజం అనే గ్రహబలమైన వ్యాధి యిప్పుడు ఇండియాను సంప్రాప్తమయింది. దీనిని పూర్తిగా అంతరింపజేస్తేగాని దేశానికి మళ్లీ సంపూర్ణారోగ్యం కలగదు." అని పండిత జవహరులాలుగారు లాహోరులో సత్యాగ్రహ ప్రెయినింగు శిబిరంలో వుపన్యసించారు. (ఆ. ప్రె.)

* * *

డాక్టరు సి. ఆర్ రెడ్డిగారిప్రకటన

మదరాసు, మే 25:—

"ప్రస్తుత సమయంలో భారత కాంగ్రెసు నాయకులున్నూ భారత ముస్లింలీగు నాయకులున్నూ కలిసి దొరతనంవారికి యుద్ధంలో అత్యధికమైన సహాయమును చెయ్యవలెను. డాక్టరు రాజేంద్రప్రసాదు, సత్యమూర్తిగార్లు మొదలైన కాంగ్రెసునాయకులు దూరదృష్టితోచేసిన ప్రకటనవల్ల ప్రస్తుతం కలిగిన ముప్పు పోవడం ప్రస్థితిని కాంగ్రెసువారు బాగుగా తెలుసుకొన్నట్లే కనబడుతోంది. దేశంలో అన్నిపార్టీలవారున్ను తాత్కాలికంగా వివాదాలను మరచిపోయి యేకీభవించి యుద్ధంలో దొరతనంవారికి వెంటనే సహాయం చేయాలని చాలామంది ముస్లిం నాయకులుకూడా ప్రకటనలను చేస్తున్నారు. సుభాష్ చంద్రబోసుగారు చాలా సంకుచితభావంతో మిక్కిలి ప్రమాదకరమైన పద్ధతిని అవలంబిస్తున్నట్టు కనబడినా, యీ సమయంలో బోసుగారే యెక్కువ ధైర్యంతో మంచిప్రకటన చేశారు. ఇప్పుడు బ్రిటిషువారు మనకిచ్చేది నిజమైన స్వాతంత్ర్యం కాదు. వారు మనకు స్వాతంత్ర్యము నిచ్చినా దేశంలో అల్లరులు హెచ్చుగా వుండడమున్నూ విదేశీయులు మన దేశంమీదికి యుద్ధానికి రావడమున్నూ జరిగినట్టయితే మనము స్వాతంత్ర్యమును కలుపుకోలేము. కాబట్టి దేశంలో అన్నిపార్టీల వారున్నూ యేకీభవించి దేశరక్షణానికి గట్టి ప్రయత్నం చెయ్యవలెను. అని బోసుగారు ప్రకటించారు. "ప్రస్తుత సమయంలో కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించడంవల్ల మన దేశానికి మిక్కిలి అధికమైన అపఖ్యాతి కలుగుతుంది ఇది చాలాఅగౌరవకరమైనపని అని జవహరలాలుగారు వ్రాశారు.

ప్రస్తుత సమయంలో ఇండియాలో అన్నిపార్టీలవారున్నూ కలసి యుద్ధంలో శక్తివంచన లేకుండా దొరతనంవారికి సహాయంచేస్తే మనదేశానికిఅత్యధికమైనగౌరవం కలుగుతుంది. మనం విశ్వమానవకోటికి ఘనతమమైన సేవను చేసినవారమవుతాము. ఈ యుద్ధంలో బ్రిటనుకు జయంకలగకపోతే ఇండియాకు మిక్కిలి గొప్ప ఆపద కలుగుతుందని అందరుకూడా అంగీకరించారు. దేశంలో అన్నిపార్టీలవారున్నూ తమ వివాదాలను మరచిపోవాలి. దేశంలో ప్రజలున్ను దొరతనాలవారున్నూ కూడా దేశరక్షణం నిమిత్తం మిక్కిలి గొప్ప యేర్పాట్లను చెయ్యాలి అని నాయకులందరూ ప్రకటిస్తూనే వున్నారు.

ఇప్పుడు యే పార్టీవారు మంత్రివర్గాల నేర్పరచినా సరే యుద్ధసన్నాహాలను అత్యధికంగా జరపడం ప్రధానం కాంగ్రెసు ముస్లింలీగు యీ రెండు పక్షాలవారున్నూ కలిసి మిశ్రమ మంత్రివర్గాల నేర్పరిస్తేగాని దేశంలో యేర్పాటు లు మిక్కిలి ప్రశంసనీయంగా జరగవు ఇప్పుడు పార్టీల అభిమానమును పూర్తిగా వదలుకొని ప్రజలందరూ జాతీయాభిమానంతోనే పనిచెయ్యాలి. ప్రస్తుతపరిస్థితులనుబట్టి యీ రెండు పార్టీలవారున్నూ కలసి పనిచేయడాని కేవిధమైన అభ్యంతరమూ కలగదు, కలగకూడదు. మన వివాదాలు యీ మహాసమయంలో మటుమాయం అయిపోయాయి. హిందువులు ముస్లిములుకలసి దొరతనక్షణమేమనకుస్వరాజ్యం వచ్చితీరుతుంది. ముస్లిములు, హిందువులు లేక కాంగ్రెసువారు, ముస్లిములీగువారు మనఃపూర్వకంగా యేకీభవించి పనిచెయ్యాలి. ఇదే ముఖ్యతమం. ఇది కొనసాగుతుందా? రాజప్రతినిధి కార్యసంఘంలో మరికొంత మంది భారత రాజకీయ నాయకులను సభ్యులనుగా నియమించడం వల్ల అధికమైన లాభమేమీ మనకు కలగదు ప్రస్తుతం నేమనలు డైరెక్టరీ ముఖ్యంగా వుండాలి. శాఖలకు సంబంధించిన విధులు వివరాలు దీనికి చీకాకును కలిగించగూడదు. సైన్యం, పరిశ్రమలు, రాజ్యాంగవిధానం, మొదలైన గొప్పసమస్యలను గురించి మాత్రమే యీ డైరెక్టరేటు వారాలోచిస్తూవుండాలి. ఈ సంఘంలో అన్నిపక్షాల ప్రతినిధులు వుండాలి. పేరు దీక్షతో యుద్ధకార్యాలను కొనసాగిస్తూ వుండాలి. ఈ యుద్ధంలో బ్రిటిషువారికి జయం కలగకపోతే భారతదేశానికి మిక్కిలి గొప్ప దుస్థితి కలుగుతుంది. మన నేశం శత్రువుల్లమైపోతుంది. కాబట్టి జయంకలగడంకోసం యెటువంటి త్యాగమును చేయడానికైనా మనం వెనుదీయకూడదు." అని ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలరు డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు ప్రకటించారు. (ఆ. ప్రె.)

పెన్నలో పడవమునుగుట

శవము లింకను కన్పించలేదు

ప్రమాద వివరములు

నెల్లూరు, మే 24:—నెల్లూరు పెన్నానదికి ఉత్తరపుగొడ్డునుండి దక్షిణపుఒడ్డునకు పడవ సమారు నూరుమందికిపైగా ఎక్కించుకొని వచ్చుచుండగా మధ్యలో పడవ వొరిగి సుమారు 80 మందికిపైగా చనిపోయినట్లు పాఠకులకు తెలిసియున్నది. ఈ బోటులో ఒక పెండ్లిపార్టి వారు వున్నట్లును పెండ్లికొడుకు మాత్రము బ్రతికినట్లు తెలియుచున్నది. మిగతవారి విషయము తెలియలేదు.

పై ప్రమాదమునుండి తప్పించుకొని వచ్చిన బిక్కి నాగయ్య కొవ్వూరు మాలపాలెం నివాసియిట్లు చెప్పినాడు:—పడవలో షుమారు నూరుమందికిపైగా కలరనియు, గెనుసుగడ్డలుగల గోతిములు, ఒక పెండ్లిపార్టీవారును, 20 మంది స్త్రీలును, కొందరు నెల్లూరులో మజ్జిగ అమ్ముకొనువారును, కొందరు తమలపాకులు అమ్ముకొనువారును కలరు. బోటులోకి నీళ్లు వచ్చుచుండగా ఒకప్రక్కకు వచ్చినందున మునిగి యుండునని యును, బోటు చాలా పాతదనియును చెప్పెను.

పడవలో నున్నవారు జాస్తిగా కొవ్వూరు, యినమడుగు, పోతిరెడ్డిపాలెం, మున్నగు గ్రామములవారు కలరని తెలియుచున్నది.

అనేకమంది ఏటిగొడ్డున విలపించుచున్నారు. కళేబరములు యింతవరకు దొరకలేదు. (స్వ. వి.)

కమ్మచరిత్ర పరిశోధక మహాసభ

గుంటూరు, మే 23:— పదయూడవ కమ్మ మహాజనసభ గుంటూరులో మే 28 వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభ మౌతుంది. మహాజనసభితోపాటు ఆ రోజునే కమ్మచరిత్రపరిశోధక మహాసభకూడ జరుగుతుంది. కమ్మచరిత్ర పరిశోధక మహాసభకు శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు ప్రారంభిస్తారు. కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారు అధ్యక్షత వహిస్తారు. అని కొసరాజు రాఘవయ్యచౌదరి (పబ్లిసిటి ఆఫీసరు) వ్రాయుచున్నారు.

శ్రీ రెడ్డి సన్నాసయ్యగారు

విశాఖపట్నం, మే 23:—బర్మాలోని సుప్రసిద్ధాంధ్రులైన శ్రీ రెడ్డి సన్యాసయ్యగారు మాతృదేశంరచ్చినసందర్భంలో మే 22-వ తేదీ సింధియా బ్రీము నేవిగేషను ప్రోకర్లూ, తదితరులూ వారికి ఘనమగుస్వాగత మొసంగిరి. శ్రీ సన్నాసయ్యగారు రంగూనులో గొప్ప కార్మికనాయకులు. దాతలు - ఏలూరులో నిర్మించిన స్వగృహమందు గృహప్రవేశమహోత్సవమునకై నేను ఏలూరు వెళ్లితి.

కీ॥ శే॥ డాక్టరు నండూరు శివరావుగారు

డాక్టరు శివరావు పంతులుగారు జెజవాడ సర్వనారాయణపురంలో 23-6 40 తేదీ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు పరమపదించిరి. వీరు గుడివాడలో చాలా సంవత్సరములు వైద్యసేవచేసియున్నారు. వీరు సుప్రసిద్ధ వైద్యులే గాక జాతీయ వాదులును, కవితాశక్తియునుగలిగిన నిపుణులు. వీరు చంద్రగుప్తనాటకమును, చండికసినోరియా నిర్మాణకర్తలు. వీరి అకస్మాత్తు మరణమునకు చింతింపుచు వీరి కుటుంబమునకు సానుభూతి తెలుపుచున్నాము.

గూడూరు వియ్యన్న.

శ్రీ పిల్లలమర్రి ఆంజనేయులుగారి సూచన

తెనాలి, మే 24:—

భారత సమస్యాపరిష్కారమునకై శ్రీ పిల్లలమర్రి ఆంజనేయులుగారి కీక్రింది సూచనల గావించుచున్నారు:—

1. వారము రోజులలోగా వివిధనాయకులు సమావేశమై సమస్యల చర్చించి విభేదముల మట్టుపెట్టి, సమాధానమునకు రాలేరా?

2. ప్రస్తుత విషమావస్థలో బ్రిటను భారతదేశవిషయమై హృదయపూర్వకమగుదృష్టి బరుపలేదనుమాట అంగీకరించవలసినదే. ఇది ఒకవిధముగ అంతర్జాతీయసమస్యయే అయినను, భారత రాజ్యాంగసమస్య బ్రిటను భారతదేశములు పక్కరింగుకొనవలసిన గృహసమస్యయే అటులనుత్రించి సానుభూతి సౌహార్దభావములతో భారత ప్రజలకు వంశానుక్రమముగ వచ్చుచున్న రాజభక్తిలో నమ్మకముంచి భారతసమస్యను బ్రిటను పరిష్కరింపయత్నించునా? దేశములో అత్యధిక సంఖ్యాకుల ప్రతినిధిసంస్థయగు కాంగ్రెసు కోర్కెల వెంటనే మన్నించునా? మతసమస్యలను స్వల్ప గృహసమస్యలను భవిష్యన్నిర్ణయమునకు విడచునా?

(3) పై విధాన్సు లేమియు సాధ్యపడనిచో కాంగ్రెసు పదవులు స్వీకరింపనిచో మితవాదులు జస్టిసు కక్షివారు, జాతీయ స్వరాజ్యవాదులు, హిందూమహాసభవారు గలసి సంయుక్త జాతీయ పక్ష మేర్పరచి, అత్యావశ్యకబలము గల కక్షగ నేర్పడి రాష్ట్రప్రభుత్వములను నడుపజాలునా?

ఇందులకు మద్రాసు ఆదర్శప్రాయమై యుండదు వేయునా?

భారత రక్షణ

క్రొత్తగా సైన్యమునచేరుట కవకాశము

ప్రభుత్వ ప్రకటనము

సిమ్లా, మే 25:—

భారతదేశమునకు రానున్న ఉపద్రవమును బాపుటకు భారతదేశ మెంతవరకు సైన్యములను సమకూర్చగలదో అంతవరకు సైన్యములను సమకూర్చవలెనని ఉత్తరువులు పంపబడినవి. ఇదివరకు గైకొనబడిన చర్యలు గాక యిప్పుడు క్రొత్తగా చర్యలు గైకొనబడుచున్నవని ప్రకటన స్పష్టము చేయుచున్నది. క్రొత్త సేవలను జతపరుచుట చేత భారతీయులకు కమిషనులు, ఇతర ఉన్నతి పదవులు లభించునని ప్రకటన తెలుపుచున్నది. క్రొత్తసేవలను యేర్పరచుటలో ఇండియన్ టెరిటోరియల్ ఫోర్సు, ఇండియన్ స్టేట్ ఫోర్సెసుయొక్క శక్తిసామర్థ్యములు పూర్తిగా ఉపయోగింపబడును. వాయువిమానదళములో క్రొత్తవారు చేర్చుకొనబడి, తర్ఫీదు చేయబడుదురు. మలయా, మధ్యప్రాచ్యము, ఫ్రాంసుదేశములకు సైనికులు పంపబడిరని సర్వత్ర తెలిసియేయున్నది. భారతదేశ సముద్రములో రాయల్ ఇండియన్ నేవీ, రాయల్ నేవీతో కలిసి పనిచేయవలెనని గూడ ఉత్తరువులు గావింపబడియుండెను. (ఆ. ప్రె.)

* * *

టంగుటూరి ప్రకాశంపంతులుగారి ప్రకటన

మదరాసు, మే 25:—

"ఇప్పుడు భారతదేశమును కాపాడడం యేలాగ? బ్రిటనుకు యుద్ధంలో భారతీయులు సహాయం చేయడం ఎలాగ! అనేవే యిప్పుడు మనకు మిక్కిలి ముఖ్యమైన సమస్యలు. భారతదేశము స్వతంత్ర దేశమే అని యిప్పుడైనా దొరతనంవారు ప్రకటించి ఉంటే భారతీయులు వారికి యుద్ధంలో అత్యధికమైన సహాయం చెయ్యడానికి వీలుగావుండేది. ఈయుద్ధంలో బ్రిటిషువారు జయిస్తే వారు భారతీయుల స్వయం నిర్వహణాధికారమును అంగీకరించవలసివుంటుంది. వారు వోడిపోతే యీ ప్రశ్నయే కలగదు. జర్మను నాజీలు యూరపులో చాలా చిన్న దేశాలను జయించి యింగ్లీషు ఫ్రెంచులకాకా రాగలిగారు. కాబట్టి బ్రిటను ఫ్రాన్సు దేశాలవారికి తమ దేశాలను రక్షించుకోవడమే ముఖ్యకర్తవ్యంగా యేర్పడింది. అలాగే భారతదేశమును రక్షించడమే భారతీయులకు ముఖ్యకర్తవ్యంగా యేర్పడ్డది. ఇండియాను కాపాడవలసిన బాధ్యత బ్రిటిషువారికి కూడా వుంది. యుద్ధం ప్రారంభమయి 7 నెలలైనా ఇండియా దొరతనంవారు యిండియాలో సేనలను సిద్ధపరచడంవిషయంలో తమపద్ధతులను మార్చుకోవడం లేదు. భారతదేశరక్షణమునుగురించి వెనకసర్ పెర్సీసైక్సుగారున్ను, యిప్పుడు సంయుక్తరాష్ట్రాల గవర్నరు సర్ మారిను హెల్లెటుగారున్ను కూడా చెప్పారు కాంగ్రెసువారు యుద్ధకార్యములకు నిమిషంలో లక్షలకొలది యుద్ధవీరులను సిద్ధపరచగలరు. ఇండియాకు స్వాతంత్ర్యం యిస్తే మతవివాదాలన్నీ వెంటనే తొలగిపోతాయి. దేశరక్షణానికి ప్రబలమైన సేనకూడా లభిస్తుంది తప్పనిసరియైతే యీ సైనికులు యుద్ధంలో దౌర్జన్యపద్ధతులనుకూడా అవలంబిస్తారు. లేకపోతే అహింసానిరతితో శాంతిసైనికులుగానే పని చేస్తారు. ఇండియాలో యుద్ధంలో పనిచేయగలవారు అనేక కోట్లమంది వున్నారు గనక దొరతనంవారు గత 150 యేళ్లనుంచిన్నీ భారతీయులకు మిలిటరీ ట్రేయినింగు యియ్యకపోవడంవల్ల యిప్పుడు వారికి సమర్థులైన సైనికులు లభించకుండా వున్నారు. ఫ్రాన్సుదేశంవారు బ్రిటిషువారికి సహాయంచేస్తూవున్నా, బ్రిటనుకు బలహీనత కలిగింది కాబట్టి యిప్పుడైనా బ్రిటనుదొరతనంవారు భారతీయులకు పూర్ణస్వరాజ్యమును యియ్యవలెను. అధికారమునంతా భారతీయులకు వశపరచవలెను. అప్పుడు భారతీయులు యుద్ధంలో బ్రిటిషువారికి బాగా సహాయం చేయగలుగుతారు." అని ప్రకాశంపంతులుగారు ప్రకటించారు. (యు. ప్రె)

ముస్లింలీగులో చేరుము

ఘటారినవాబ్‌గారి ప్రబోధం

మూరదాబాదు, మే 25:—

ముస్లిములందరు ఏకమై ముస్లింలీగులో చేరవలెను-అని ఘటారీ నవాబ్‌గారు కౌన్‌హాలులో నుపన్యసించు చెప్పిరి. భారతదేశ విభజనసిద్ధాంతమును విరమించి, తమసంఘమును దేశమును రక్షించుటకు సిద్ధముగానుండవలె ననిరి. (ఆ. ప్రె)

ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు విరాళము

చిత్తూరుబోర్డు రూ 360/- నిచ్చుట

వాల్తేరు, మే 23:—

చిత్తూరుజిల్లా బోర్డువారు జయపూర్ విక్రమదేవ శాస్త్రపరిశోధనాలయలో డాక్టరేట్ ఫెలోషిప్ ఏర్పాటుకై రూ 360/- ఉదారవిరాళమును ఆంధ్ర విశ్వవిద్యాలయమువారికొసంగిరి. విరాళమును విశ్వవిద్యాలయమువారు కృతజ్ఞతతో స్వీకరించిరి.

రేడియో ఉపయోగము

యుద్ధంవల్ల అతిశయించిన రీతి

బాకారిగారి ఉపన్యాసం

లక్నో, మే 24:—

బ్రాడ్‌కాస్టింగు కంట్రోలరు ఏ. యస్ బాకారిగారు సంయుక్తరాష్ట్రాలనందు మూడు రోజులు సంచారముచేసి రేడియోవిషయమై తమ అభిప్రాయము నిట్లు ఎరిగించిరి. రేడియోమూలమున యుద్ధవార్తలు అతిశీఘ్రముగా తెలుసుకొనగల్గుచున్నాము. వెనుకటి ఏయుద్ధములో కూడా యిట్టి అవకాశము కలుగలేదు. రేడియో సాధనమమూలముగా యీ యుద్ధమునకు ఒక ప్రత్యేకత ఏర్పడుచున్నదని చెప్పవచ్చును. కేవలము యుద్ధవార్తలు తెలుపుట గాక ఆవార్తలయొక్క ప్రాముఖ్యమును వివరించు ఉపన్యాసములను అప్పుడప్పుడు రేడియోద్వారా వినిపించుట అవసరము. అఖిలభారత రేడియోవారు యీపని జేయుచున్నారు. యుద్ధకార్యక్రమములే ప్రధానముగా భావించి యితర కార్యక్రమములు మానివేయుటలేదు సంగీతము వ్యవసాయాది విషయముల ఉపన్యాసము లిదివరకన్న ఎక్కువయ్యె నేగాని తక్కువ కాలేదు. మంచి శాస్త్రీయమగు సంగీతము వినిపించుటలోను గ్రామస్థులకు ఉపయుక్తములగు ఉపన్యాసము లిప్పించుటలోను లక్నో రేడియో స్టేషను ముందంజ వేయుచున్నదని చెప్పవచ్చును. ఇండియా ప్రభుత్వమువారు మంచి మంచి రేడియో కార్యక్రమము లేర్పాటు చేయుచుండగా ఎక్కువ మంది ప్రజలు రేడియోను ఆనందించునట్టి ఏర్పాట్లు గావించు భారము రాష్ట్ర ప్రభుత్వములమీద నున్నది. (ఆ. ప్రె.)

మద్రాసు రేడియో

(28-5-1940)

మదరాసు 1. ఉదయం: 7-30 గం. వాద్యసంగీతం 8-0 గం. తెలుగులో వార్తలు. 8-10 గం. తమిళమున వార్తలు. 8-20 గం. గ్రామఫోనురికార్డులు 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం.ముగింపు.

మధ్యా: 1-0 గం. శ్రీ టి. కే. పిచ్చు అయ్యంగారు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. తెలుగులో స్త్రీలకొరకు కార్యక్రమం 2-0 గం. వాద్యసంగీతం 2-30 గం. ముగింపు.

సాయం: 4-0 గం. శ్రీ టి. కే. పిచ్చు అయ్యంగారు (గాత్రం), 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. వాద్యసంగీతం 5-10 గం. తెలుగులో వార్తలు. 5-15 గం. తమిళమున వార్తలు. 5-20 గం. శ్రీమతి యం. యస్. సుందరం. (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. మాస్టర్ బాలచంద్రన్ (సితార్) 6-30 గం. శ్రీ పలయూరు కే. వెంకట్రామయ్యర్ (గాత్రం) 7-0 గం. తెలుగు ప్రసంగం (శ్రీనివాస శిరోమణి) 7-10 గం. గ్రామఫోను రికార్డులు 7-20 గం. తెలుగులో వార్తలు, 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. "తల్లి" తమిళనాటకం 9 0 గం. ప్రసంగం 9-10 గం. గ్రామఫోను రికార్డులు. 9-15గం. స్థానికవార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమునవార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. తదనంతరం మదరాసు 2 లో వలె 10-30 గం. ముగింపు

మదరాసు 2 సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గ్రామీణుల కార్యక్రమం 6-30 గం. నుండి 8-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీ వి. సేతురామయ్య (సితేలు) 9-45 గం. శ్రీమతి యం. యస్. సుందరం (గాత్రం) 10-30 గం. ముగింపు.

ప్రయాగ మహిళా విద్యాపీఠం

ప్రయాగ మహిళా విద్యాపీఠములో అయిదు రూపాయలు చెల్లించుకొన్నచో దక్షిణాదినుండి వచ్చు 25 మంది స్త్రీలకు ఉచితముగ వసతి భోజనము నిచ్చి హిందీ నేర్పబడును. దీనికితోడు ఆంగ్లము, సంగీతము, చిత్రరచన, కాశీవిశ్వవిద్యాలయ ఎం. ఏ పరీక్షకు తర్ఫీదు ఒసంగబడును. కాలేజి జులై 5-వ తేది తెరవబడును.

మెట్రిక్యులేషన్ లేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసయి 15 మార్కులు గల్గు భరించుకొను వారికి 15 రూపాయల ఖర్చుతో 9 మాసములు లెక్కించు ఒసంగబడును అయితే వారికి వ్యవహారమునకు పరిపడుహిందీ రావలెను. అట్టివారికి సంయుక్త రాష్ట్రముల ఉన్నత పాఠశాలలో ఉద్యోగములు దొరకును.

బొంబాయి మార్కెటు

బొంబాయి, మే 25:—

నేటిదినము బొంబాయి స్టాకు ఎక్సుఛేంజి మార్కెటులో ప్రారంభమున ధరలు కొద్దిగ పెరిగినను మార్కెటు ముగియునరికిక్షీణధరలు స్థిరపడెను. బంగారము ధర పెరిగెను.

లండను మార్కెట్టు

(యు. పి. కేబిల్)

లండన్, మే 25.—

నేటిదినము లండను స్టాకు ఎక్సుఛేంజి మార్కెటనందు యుద్ధ పరిస్థితులవల్ల ఎట్టి మార్పు కలుగలేదు. నూటికి 1 వడ్డి చొప్పున ధనము అప్పులకు దొరకుచుండెను. ట్రెజరి బిల్లుల డిస్కౌంటు రేటు 1 పౌను 8 1 పెన్నీల చొప్పున నుండెను. 1180 లక్షల పౌనుల ట్రెజరి బిల్లులకు దరఖాస్తులు పంపబడెను నేటిదినము వాల్‌స్ట్రీటు మార్కెటులు మూయబడెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను మారకము

లండను, మే 25 —

	కడపటిధర	నేటిధర
న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.03½
లండను - పారిసుకు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	86.25	86.25
,, మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
,, ఆమ్స్టర్‌డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, బెల్గ్రేడ్	62.75	62.75
,, బెర్లిన్‌కు	17.85/17.95	17.85/17.95
లండను (బో)	1/5-31/32	1/5-31/32
లండను (వి)	1/6 1/32	1/6-1/32

వేరు సెనగ

(రూటరు) లండను, మే 25.—

	కడపటిధర	నేటిధర
నారమాండెల్ తీరపు సెనగ టన్ను	1-ది	
పా.	17-0-0	17-0-0
	Quoted	Quoted
మే	17-0-0	17-0-0
	Quoted	Quoted
జూన్	17-0-0	17-0-0
	Quoted	Quoted

న్యూయార్కు-దూది

న్యూయార్కు, మే 25.—

	కడపటిధర	నేటిధర
జూలై	9.45	9.49
అక్టోబరు	10.37	10.41
జూలై (క్రొత్తకంట్రాక్టు)	9.66	9.67
అక్టోబరు ,, ,,	8.81	8.79

అవిసెనూనె

లండను, మే 25:—

	కడపటిధర	నేటిధర
గట్టుతీసినది లండన్-మాంట్రియల్		
టన్ను	47/6	47/6

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, మే 25:—

	కడపటి	నేటిధర
మనీటోరియా		
సెప్టెంబరు	16-7-6	16-7-6
	Quoted	Quoted
మే-జూన్		
	Quoted	Quoted
తెలుపుగింజలు బొంబాయి టన్ను		
పా॥	20-10-0	20-10-0
	Quoted	Quoted
మే-జూన్		
	Quoted	Quoted
ఎర్రగింజలు		
ఆశిష్టు నల్లనివి	8-7-6	8-2-6
	Quoted	Quoted
మే-జూన్		
	Quoted	Quoted

అహ్మద్‌జాయి ప్రదేశము-సేనలు ఖాళీ చేయుట

పెషావరు, మే 24:—

సరిహద్దుజాతులలో శత్రువులనువారిని వశగొట్టుటకుగాను అహ్మద్‌జాయి జాతివారి ప్రదేశమును ఇండియా ప్రభుత్వమువారి సైన్యము ఆక్రమించుకొనెను ఆ సైన్యమిప్పుడు తొలగింపబడెను. శత్రువులకు ఆశ్రయమియ్యక వారిని పట్టి యిచ్చుటకు అహ్మద్‌జాయి ఖాన్దారులు ప్రాతఃపూర్వకముగ ఒప్పుకొనక కనుక్కొనిరి.

సరిహద్దు రాష్ట్రములోని జోసాన్ గుజ్జరవాలీ అను గ్రామములో నాలుగిళ్లు సరిహద్దు జాతులవారు దోపిడిచేసిరి. ఇద్దరిని పోలీసువారు పట్టుకొనిరి.

మెయి

ఆంధ్రపత్రిక

1940 సం॥ మే 26 తేది ఆదివారము

ఫ్లాండర్సు యుద్ధము ప్రారంభమగుట

ఫ్రెంచి సేనానాయకుల తొలగించుట

ఇండియామంత్రి ప్రకటనము

బ్రిటిష్ వైఖరిమారలేదు

కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని ప్రకటన

ఇతర నాయకుల అభిప్రాయములు

సైనిటాలు, మే 25:—

"ఇండియా విషయమై బ్రిటిష్ ప్రభుత్వము వారి దృక్పథమునందు మార్పు అవతియు లేనందుకు దుఃఖింపవలసియున్నది" అని ఎమెరీగారి కామన్సు ప్రకటన విషయమై అభిప్రాయ మడుగగా కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్ కలమ్ ఆజదుగారు చెప్పిరి. 'క్రొత్తఇండియామంత్రి భావమునందును, భాషయందును గూడ జెర్మెండు ప్రభువుప్రాపలనే తిరిగి చెప్పుచున్నాడు. జెర్మెండుప్రభువు గావించుచుండిన ప్రకటనల విషయమై కాంగ్రెసువారి అభిప్రాయము అనేకసార్లు స్పష్టము చేయబడియుండెను అని మౌలానా ఆజదుగారు చెప్పిరి. (అ. ప్రె.)

* * *

కాంగ్రెస్ కార్యదర్శి

అలహాబాదు, మే 25:—

భయమును వ్యాపింపజేయుట అను శీర్షిక క్రింద పత్రికలలో వ్యాసము వ్రాయుచు ఆంగ్లదేశములో జరుగుచున్న ప్రచారమునకును, భారతదేశములో జరుగుచున్న ప్రచారమునకును తారతమ్యము తెలుపుచున్నారు. ఆంగ్లప్రజలకు ధైర్యము, ఉత్సాహము కలిగింపబడుచుండుట భారతదేశములో తద్వ్యతిరేకముగా జరుగుచుండెనని ఆయన చెప్పుచున్నాడు. జర్మనీవారు మనపై దండెత్తుదు రనియు, జపానువారు దండెత్తుదు రనియు, ఇత్యాది భయముల ప్రజలకు కలగజేయబడుచున్నవి. వీనిని విని ప్రజలు భయభ్రాంతు లగుచున్నారు. అని ఆయన వ్రాయుచున్నాడు. ఈ భయము కాంగ్రెసేతరులకు మాత్రమేగాక, కాంగ్రెస్ వారిలోనికిగూడ వ్యాపించినది. కాంగ్రెసువారు ఈభయమును అంతబహిరంగముగా వెల్లడి చేయకపోయినను భయము మాత్ర మున్నది అని వ్రాయుచున్నాడు.

మిత్రమండలివారికి ఇండియా చేయగల సహాయము విషయమై చెప్పుచు భయము ప్రజలకు చిత్తవిభ్రమము కలిగించక తప్పదనియు, భారతదేశము అస్వతంత్రము, నిర్వీర్యము నగుటచే యుద్ధములో తోడ్పడజాలదనియు ఆయన చెప్పుచున్నాడు. స్వతంత్రభారతము బలము, ఉత్సాహము కలిగియుండును గనుక న్యాయధర్మములకై తోడ్పడగలుగునని ఆయన చెప్పుచున్నాడు. (యు. ప్రె.)

* * *

సర్ రాధాకృష్ణన్‌గారు

కలకత్తా, మే 25:—

దేశరక్షకదళములలో చేరుటకు వేలకు వేలు యువకులు సిద్ధముగా నుండ భారతదేశమునకు కలిగినదని స్పష్టమగు స్థితికి సర్ అస్తోష్ ముఖర్జీగా లెంతియు దుఃఖించెడివాడు అని సర్ అస్తోష్ ముఖర్జీగారి సాంవత్సరిక సమయమున ప్రార్థన గావించుచు సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

ఇప్పుడు ప్రచారములోనికివచ్చిన క్రొత్తపద్ధతులలో శరీరబలము, స్థైర్య సాహసములు అంతగా పనికిరావు. తెలివితేటలు, యంత్రసంపదయెక్కువగా పనికివచ్చును. ఈ విషమసమయమున బెంగాలువంటిరాష్ట్రముగూడ ఇండియాదేశ రక్షణమునకు బాగుగా తోడ్పడవచ్చును బ్రిటిషువారు సరియైన దార్యగైకొనుటకు మన నాయకులు ప్రతీక్షించుచున్నారు" అని ఆయన చెప్పెను.

ఆంగ్లదేశమునకు దూరదృష్టి, ధైర్యము, రాజనీతి యున్నచో నాంగ్లచరిత్రలో నిదివరకెన్నడును కనివిని యుండని విధమున నాంగ్లదేశము మానవకోటికి బ్రహ్మాండమైన సేవచేయగలుగును. ఇట్లుచేసినచో ప్రపంచమునకు ఇంగ్లండు నాయకమణియై వెలసియుండెడిది. భారతదేశములో అంగబలము, అర్థబలము రెండును కలవు. భారతప్రజలు స్వేచ్ఛ, ప్రజాప్రతినిధి ప్రభుత్వమునందు అనురక్తులయున్నారు. నిరంకుశత్వమును, అన్యపరిపాలనమును ద్వేషించుచున్నారు ఈ సందర్భములలో భారతదేశమును బలీయమును, స్వతంత్రమును చేసినచో భారతదేశ ప్రజలఅభిమానమును ఇంగ్లాండు మూటగట్టుని యుండెడిది అని సర్ సర్వేపల్లి గారు చెప్పిరి.

'భారతదేశవిషయమున పాలసీ తీవ్రముగా మారవలెను. బ్రిటిష్ నానాజాతిసమితిలో భారతదేశమును సమానభాగస్వామిగా మాతురమ మాటను కార్యరూపమున నుంచవలెను. ఆంగ్లదేశమునకు ఆపత్తు సంభవించిన ఈ సమయమున ఒడంబడిక చేసుకొనుటకు భారతదేశ నాయకులు సిద్ధముగా నుండిరి. ఆంగ్లేయుల క్షమాపణను ఆవశ్యకముగా గాని స్వార్థము సాధించుటకు భారతీయులు కోరుటలేదు. ఒక జాతికి మరియొక జాతికి నేర్పడు తగాదాలను యుద్ధము చేసికాక, శాంతియుతముగా పరిష్కరించుటయే ఈ యుద్ధముయొక్క ఆశయమైనచో బ్రిటిష్‌వారికి సహాయము చేయుటకు ఇండియా సిద్ధముగా నున్నది. కాని నిర్ణయము స్వతంత్ర భారతదేశముచే జేయబడెనని భారతీయు లనుకోవలెను. తగిన రక్షణలతో భావిభారత రాజ్యాంగముయొక్క ముఖ్యసూత్రములను నిర్ణయించుటకు భారత నాయకుల సభ సమావేశపరుపబడుచో బ్రిటిషువారి సదుద్దేశ్యములను భారతీయులు నమ్మెదరు. మరియు బ్రిటిషువారికి యుద్ధములో యెంత సహాయము కావలెనన్న అంతసహాయము చేయుదురు. అని సర్ రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

* * *

అల్లాబక్షుగారు

కరాచీ, మే 25:—

కామన్సులో ఎమెరీగారు గావించిన ప్రకటనమును విమర్శించుచు ఖాన్ బహదూర్ అల్లాబక్షుగారు ఈక్రింది విధముగా చెప్పుచున్నారు:—

భారత ప్రతిష్టంభనమును పరిష్కరించుటకు ఎమెరీగారి ప్రకటన యెంతమాత్రమును తోడ్పడదు. యుద్ధానంతరము చర్చలవలనను, రాయబారములవలనను 1935 సం॥ ఆక్టును మార్చుటకు ఎమెరీగారు సంకల్పించుచున్నారు. భారతదేశములో తీవ్ర విభేదము లుండుటవలన సరియైన పరిష్కారము జరుగుటకు వీలు లేకపోయెనని ఎమెరీగారు చెప్పిరి. ఈ యిబ్బందులు భారతీయులచే నెట్లు కల్పించ కొనబడెనో అంగ్లేయుల చేతిగూడ నట్లే కల్పింపబడి యుండెననిభారతీయులు తలచు చున్న సమయమున ఎమెరీగారిట్లనుట చాల నిర్దయాత్మకము. ఆతని దృష్టిలన్నియు అంతర్జాతీయ స్థితిగతులమీదనే యుండుటచేత తాత్కాలిక మగు పరిష్కారమునకై ఎమెరీగారు ఆదుర్దాగా నున్నాడని స్పష్టముగ చున్నది. కాని భారతీయుల అభిప్రాయము ఆయనకు బొత్తిగా తెలిసినట్లు లేదు. ప్రస్తుత స్థితిగతులను భారతీయు లెంతిమాత్రమును సహింపరని ఆయనకు తెలియదు. భారతదేశము చాలగొప్ప ఆశలు పెట్టుకొనియున్నది. న్యాయము, స్వాతంత్ర్యముపై నాధారపడు ప్రపంచవ్యవస్థను యేర్పరుచుటకుగూడ భారతదేశము సిద్ధముగా నున్నది. ప్రపంచ స్థితిగతులు యింత శీఘ్రముగా మారుచుండ చేరమాడు పద్ధతిలోను, ప్రాతివ్యవహార పరిధిలోను వ్రాయబడిన ప్రకటనను గావించుట ఎమెరీగారికి తగదు.

స్పష్టముగా ఎమెరీగారు ప్రకటన గావింపవలసిన సమయము వచ్చినది. ఇట్టి ప్రకటన జరిగినవెంటనే స్వతంత్రదేశమునకు రాజ్యాంగవిధానము నేర్పరుచు ప్రజాప్రతినిధిసభను వారు సమావేశపరుపవలెను. వీరు తయారుచేసిన రాజ్యాంగ విధానమును ఇంగ్లండు అంగీకరింపవలెను. ఈవిషమసమయమున భారతదేశప్రజలందరు ఏకమై భారతదేశముపేర నేకకంఠమున నొక్కటోలె కోలెదరుగాక ! (అ. ప్రె.)

* * *

విజయనగరం మహారాజాగారు

కాశీ, మే 25—

భారతదేశమునకు స్వాతంత్ర్యముండి, బ్రిటిష్ వారు వాటిలో చేయుచున్న యుద్ధములో తన యిష్టానుసారము సహాయము చేయగలుగుచో బ్రిటిష్ వారికి మితిలేని నైతిక బలము చేకూరును ఇట్లు కానిచో ఆంగ్లేయులకు పరుదుద్దేశ్యము లేదని స్పష్టమగును. అని చర్చిల్‌గారికి విజ్ఞాపనముగా విందుచు విజయనగరం మహారాజకుమార్ ఎమ్. ఎల్. ఏ గారు చెప్పుచున్నారు. ఈ విషయమును చర్చిల్ గారు గమనించి మరతులేమియు లేకుండ ఇండియాకు స్వయంనిర్ణయ సూత్రము వర్తింపబడునని వెంటనే ఆయన ప్రకటన చేయవలెనని మహారాజకుమారుడు కోరుచున్నాడు.

ఎమెరీ ప్రకటనవిషయమై ఆయన యిట్లు చెప్పుచున్నాడు. "1935 సం॥ ఆక్టు యెవ్వరికిని యిష్టములేదు. దానిని సంస్కరించి బాగుచేయుట పనికిరాదు. భావి భారతరాజ్యాంగ విధానము విదేశీయులతో డ్బాటులేకుండ భారతీయులచే స్వతంత్రముగా నిర్మించుకొనబడును. యుద్ధము అంతము కాగానే భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి యొసంగబడునని చర్చిల్ గారు స్పష్టముగా ప్రకటింపవలెను. వారిట్లు చేయనిచో మిత్రమండలివారివైపు గర్గము లేదని ప్రపంచము తలపవలసివచ్చును' అని రాజకుమారుడు చెప్పుచున్నాడు. (అ. ప్రె)

* * *

సర్ సుల్తాన్ అహమ్మదుగారు

పాట్నా, మే 25:—

నాగరికతకు కలుగనున్న మహోపద్రవమునుండి తప్పించుటకుగాను యేదో ఒకవిధమైన జాతీయ ప్రభుత్వమును యేర్పరుచుట అత్యావశ్యకమని సర్ సుల్తాన్ అహమ్మదుగారు ఇంటర్వ్యూలో తెలుపుచున్నారు. భారతరాజ్యాంగము నేర్పరుచుకొనుటకు భారతీయులే ముఖ్యపాత్రధారులగా నుండవలెనని ఎమెరీగారు చెప్పిన మాటలతో ఆయన ఏకీభవించెను. ఇది వరకు కంటె కొన్ని రాష్ట్రములలో గవర్నరుల పరిపాలనమే బాగున్నదనియు, ఆరాష్ట్రములలో మతవ్యత్యాసము యెక్కువగా నున్నదనియు ఆయన చెప్పిన యాస్థానము సక్రమముగా కొనసాగించుటకు ఈపద్ధతి తోడ్పడుచో తాను దానినే అభిమానించెదనని కాని దేశప్రజలందరి తో డ్బాటు గైకొనవలసి యుండుటచేత జాతీయ ప్రభుత్వ మేర్పడుట మంచిదని ఆయనకు చెప్పెను.

రాజ్యాంగవిధాన మంతా దానిని రద్దుచేసి ఈక్రింది పద్ధతి ద్వారా నియమింపబడిన వారిచే కేంద్రమునందును, రాష్ట్రములలోను ప్రభుత్వము నడుపబడవలెను. కాంగ్రెస్ సభ్యులు, వారి సంఖ్య యెంతయైనను సరే, లీగు వర్కింగుకమిటీ సభ్యులచేతను, లీగుసభ్యులు కాంగ్రెసువర్కింగ్ కమిటీవారిచేతను, నియమింపబడవలెను. అవసరమైనచో ఈసభ్యుల నిర్ణయము గాంధి, జిన్నాలకు వదలినచో నాకు తృప్తికలదును. సవర్కరుగారు, డా॥ అంబేద్‌కార్, కర్నల్ గిడ్నీ, సుభాష్ బోసుగారు గూడ సెలెక్షను బోర్డులలో చేర్చబడవచ్చును. గాంధిసమ్మతిలేనిది కాంగ్రెసువాది యెవ్వడును నియమింపబడరాదు. జిన్నాగారి సమ్మతి లేనిది లీగుసభ్యుడు నియమింపబడరాదు అనుపరతుమాత్ర ముండవలెను. ఆలస్యముకలుగకుండ చేయుటకుమాత్రము నే నీసూచన గావించుచున్నాను.

సర్ సుల్తాన్ అహమ్మద్ గారు మరియొక సూచనగూడ గావించుచున్నారు మెజారిటీపార్టి వారు కొయలిషను ప్రభుత్వములను యేర్పరుపవలెనని ఆయన సూచించుచున్నాడు. రాజప్రతినిధి అభ్యోనిందు ప్రజాప్రతినిధులసభలో ఈ సూచనలు విచారింపబడవచ్చునని ఆయన చెప్పుచున్నాడు. స్థితిగతు లెంత విషమముగా నున్నవో విచారించి అందరును తమ విభేదములను బాపుకొని ఒక్కనివలె వ్యవహరింపవలెనని ఆయన కోరుచున్నాడు. (అ. ప్రె)

* * *

సింధు ప్రధాని

కరాచీ, మే 25:—

బ్రిటనుకు ఆపత్తు వచ్చినప్పుడు మనము బేరము చేయరాదని ఎమెరీగారి ప్రకటనము పై వ్యాఖ్యానము గావించుచు సింధు ప్రధాని మీర్ బందేలీగారు చెప్పుచున్నారు. నాజీలను ఇంగ్లండు జయించువరకు మనము బేరమాడరాదు. అందరముకలిసి నాజీలను ప్రతిఘటించెదము. బ్రిటిషువారు గావించిన వాగ్దానములు విజయానంతరము చెల్లించబడునని మనము నమ్మలేము. అని ఆయన చెప్పెను. (అ ప్రె.)

* * *

సర్ గులామ్ హుస్సేన్‌గారు

కరాచీ, మే 25:—

నాయకులసభను సమావేశపరుపవలెనని సర్ సికందర్ హయత్ ఖానుగారు గావించిన సూచనను సర్ గులామ్‌హుస్సేన్ హిదాయతుల్లాగారు ఆమోదించుచు యిట్లు చెప్పుచున్నారు. రాష్ట్రీయశాసనసభ లన్నిటిచేతను, కేంద్రశాసనసభవారిచేతను ఎన్నుకొనబడిన ఒక సభ జరుగవలెను అన్నిశాసనసభల అవసరసమావేశములు యిందుకై జరుపబడవలెను. రాజ్యాంగవిధానము అమలులో నున్నరాష్ట్రములలోగూడ ఈ అవసరసభ జరుగవలెను. ఇట్టి సభ జరుపుటకు కొన్ని యిబ్బందు లున్నమాట వాస్తవమే. కాంగ్రెసు, లీగు, హిందూ సభలవారికి విభేదములున్నను సభ జరుగుచో విభేదములు తొలగు అవకాశము కలదు. ప్రస్తుతసమయమున రాజీ అత్యవసరము. (అ.ప్రె)

* * *

శ్రీ జంషద్ మెహతాగారు

కరాచీ, మే 25:—

'ప్రపంచ వ్యవహారములు చాలక్రమముగా మారుచున్నవి. ఇంగ్లండుకు యిప్పటికంటె యెక్కువ కష్టము, కలుగకుండచేయుటకు ఓర్పుతో నేను జేయుదును' అని కరాచీ పౌరప్రముఖుడగు జంషద్ మెహతాగారు చెప్పిరి. (అ. ప్రె.)

* * *

సర్ హరూన్‌గారు

కరాచీ, మే 25:—

హిందువులను, మహమ్మదీయులను నిరర్థకవాదనివాదములలో ప్రొద్దుబుచ్చక దేశము రక్షించువిషయమై యాలోచింపవలెనని సర్ అబ్దుల్లా హరూన్ గారు భారతీయులను హెచ్చరించుచున్నారు. భారతదేశమునకు యెంత స్వాతంత్ర్యమొసంగదునో అంత స్వాతంత్ర్యము నొసంగుటకు ఎమెరీగారు రాజప్రతినిధి, జర్మెండు ప్రభువులవలె యిష్టపడుచున్నాడనియు, ఒడంబడిక చేసికొననిచోను భారతీయులదేయనియు ఆయన చెప్పుచున్నాడు (అ. ప్రె.)

* * *

యూనస్‌గారు

పాట్నా, మే 25:—

తమ రాజ్యాంగవిధానమును తామే నిర్ణయించుకొను హక్కు భారతీయుల కొసంగబడెనని ఎమెరీగారి ప్రకటనస్పష్టము చేయుచున్నది. రాయబారములద్వారా ఇంగ్లండు ఈ రాజ్యాంగ విధానమును నిర్ణయించును గాని, తమ ఆజ్ఞానుసారము గాదని గూడ స్పష్టమైనది. ఈ కారణముచే, మనల నొక్కటోలె నున్న ఉపద్రవమును ఆలోచించి క్రొత్త ఇండియామంత్రి మాటలను ఆమోదించి ఏదో ఒకవిధమైన రాజీ వస్తుగాక' యని లీగుతో ముస్లిమ్ ఇండిపెండెంటు పార్టీ నాయకుడగు ఎమ్. యూనస్‌గారు ఎమెరీగారి ప్రకటనపై అభిప్రాయము తెలుపుచున్నారు. (అ. ప్రె.)

శాసనసభ్యుల జీతములు

మధ్యరాష్ట్రములోగూడ మానివేయుట

సత్యమూర్తిగారి తీవ్ర విమర్శ

మద్రాసు, మే 25:—

మధ్యరాష్ట్ర శాసనసభ్యులకు జీతము లిచ్చుట మానివేయుటకు మధ్య రాష్ట్ర గవర్నరుగారు నిశ్చయించిరి. బొంబాయిలో ఇదివరకే ఇట్లు నిశ్చయింపబడెను. సంయుక్తరాష్ట్రములలో గూడ త్వరలో ఇట్టి ప్రకటన వెలువడవచ్చును.

మధ్యరాష్ట్ర ప్రభుత్వప్రకటనలో ఇట్లున్నది: "(రాష్ట్ర) శాసనసభల శాసన నిర్మాణాధికారంతోసహా) యావత్తు పరిపాలనాధికారము అన్నగా గవర్నరులే నిర్వహించవలసి. కాలపరిమితిని పొర్లమెంటు పాడిగించిన తర్వాత, శాసనసభ్యులకు జీతములిచ్చుట సమర్థనీయముగా కనబడుటలేదు. కాబట్టి శాసనసభ్యులు, శాసనసభలకు సంబంధించిన అధికారులు జీతము వెలకు జీతము పుచ్చుకొన్నతరువాత తిరిగి జీతము లీయబడవు."

సత్యమూర్తిగారి విమర్శ

మదరాసు, మే 26:—

బొంబయి గవర్నరు చర్యను తీవ్రముగా విమర్శించుచు సత్యమూర్తిగారు ఇట్లు ప్రకటించుచున్నారు:—

"శాసనసభ్యుల జీతము నాపివేసినందుకు బొంబయి గవర్నరును నేనభినందింపజాలను. రాష్ట్రములలో కాంగ్రెసు ప్రభుత్వములు తిరిగి ఏర్పడునని తామాశించుచున్నట్లు కర్నల్ అమెరీగారు, పార్లమెంటులో మొన్నటే చెప్పిరి బొంబాయి గవర్నరుగారు అట్టి ఆశలేదు గనుక శాసనసభ్యుల జీతములు రద్దుచేయుచున్నట్లు ప్రకటించిరి. ఇద్దరిమాటలలో ఎవరిది సిసలు? ఇండియామంత్రి అమెరీగారు బొంబాయిగవర్నరు తన నిర్ణయమును రద్దుచేసికొనునట్లుగా ఆదేశించవలెను. తమ సమోజకములలో శాసనసభ్యులు చేయవలసినపని ఎంతో ఉన్నది. బొంబాయి గవర్నరు నిర్ణయమును దేశము హర్షించదు. ఇతర గవర్నరులు వారిని అనుసరింపకుండుటయుక్తము." (అ. ప్రె)

సం॥ రా॥ ముస్లింలీగు

వర్కింగు కమిటీ సమావేశం

లక్నో, మే 26:—

సం॥ రాష్ట్రముల ముస్లింలీగు వర్కింగు కమిటీ సమావేశం నిన్న లక్నో మహమ్మదాబాదు హౌసులో చౌదరి ఖాలీకుజామనుగారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షుడు నవాబు మహమ్మదు ఇస్మాయిలుఖానుగారు జబ్బుగా ఉండటంచేత మూడు నెలలు సెలవు తీసికొని చౌదరి ఖాలీకుజామనుగారి నధ్యక్షులుగా నియమించారు. రాత్రి ప్రొద్దుపోయిందాకా కమిటీ పని చేసింది. జిల్లాలీగు చేయవలసిన పనిని గూర్చి ఆలోచించింది. (అ. ప్రె.)

ముస్లిం విద్యావిషయక సమావేశం

బొంబాయి గవర్నరు సందేశం

హుబ్లి, మే 25:—

బొంబాయిరాష్ట్ర ముస్లిం విద్యా విషయక సమావేశమునకు బొంబాయిగవర్నరుగారి క్రింది సందేశము పంపిరి:—నేటి యువకులు యువతీమణులే దేశవ్యవహార పరిష్కర్తలగుదురు. కాబట్టి వారు బాగా విద్యావంతులై యుండుట అవసరము. ముస్లింసంఘము ఇటీవల విద్యావిషయికముగా ఎక్కువగా అభివృద్ధి పొందెనుగాని ముస్లిం బాలికలు మాత్రము చాలా వెనుకబడియున్నారు."

జిన్నాగారిట్లు సందేశము పంపిరి:-

"జాతీయాభివృద్ధికి సరియైన విద్యావిధానము మూలము. ముస్లిం సంఘమును విద్యావంతము చేయుటకు విద్యాధికులు నాయకులు తీవ్రముగా ఆలోచించవలసిన సంగతి. చర్చలమూలంగానైనా పరస్పరాభిప్రాయప్రకటనల మూలంగానైనా ఒక మార్గము కనబడదు. అందుకొరకే ఈ సమావేశ మేర్పాటుచేయబడినది. దేశములో రాజకీయ వాతావరణము మాటిమాటికి మారుచున్న ప్రస్తుత పరిస్థితులలో, ఈసమస్య మరింత ప్రాధాన్యం వహించుచున్నది. ముఖ్యంగా బొంబాయి రాష్ట్ర ముస్లిముల సంగతి ఈ సమావేశము యోచింపవలెను.

సమావేశం నేడుదయం ప్రారంభమైనది. (యు. ప్రె)

మహమ్మదీయుల రాజభక్తి

క్రొత్తఢిల్లీ, మే 25:—

ఎంపైర్ డేనాడు ఢిల్లీ ముస్లిం అసోసియేషను సభ్యులు సమావేశమై రాజుగారియెడల భక్తి ప్రకటించిరి. అన్నివర్గముల ప్రభుత్వము వారికిక్రోడ్పడుటకు వారు తీర్మానించిరి. మరియు నాజీలను రాక్రమణలను వారు ఖండించిరి. భారతదేశములో నన్ని పార్టీలవారును ఏకమై నాజీ ఉపద్రవమును తొలగింపవలెనని సభవారు కోరిరి. (అ. ప్రె.)

కార్మికులజీతపు హెచ్చింపు

రోజుకు అర్ధణా

నాగపూరు కమిటీ సిఫార్సు

లాభముపుచ్చుకొనకుండ ధాన్యపు సప్లై

నాగపూరు, మే 25:—

యుద్ధమునూలంగా ధరలు హెచ్చుటకనుగుణముగా, వెలకు నూరుటేక నూరుకన్న తక్కువ జీతములవారికి జీతము హెచ్చింపుట అవసరమని మధ్యరాష్ట్రప్రభుత్వంవారు పి. సి. మహానోలాబీగారి అధ్యక్షతను నియమించిన కమిటీ సిఫార్సు చేసెను.

కమిటీ నిర్ణయం

పైన తెలిపినటువంటి ప్రతి కార్మికునికి రోజుకు అర్ధణాచొప్పున, ఇప్పుడు ఇచ్చుచున్న జీతముతోపాటు అదనముగా ఇయ్యవలెను. యుద్ధము మొదలు పెట్టినప్పటికన్న కార్మికుల జీవన వ్యయము తెలుపు ఇండెక్సు నంబరు ఆరు పాయింట్లు పెరిగినది. యుద్ధపరిస్థితులలో ధర ప్రతినెలకు మారుచుండును ఎనుక ఒక నెలలో ఇండెక్సు నంబరులో కలిగిన మార్పునుగాక వరుసగా మూడునెలలలో సగటున కలిగినమార్పును ప్రమాణముగా తీసికొనవలెను. 1939 ఆగస్టులోని ఇండెక్సు నంబరుకన్న ఒక మూడునెలలకాలములో సగటు ఇండెక్సునంబరు ఎంత ఎక్కువగా నుండునో దానినిబట్టి, ఆమూడునెలల కాలమునకు రెండునెలల తరువాత ఇయ్యవలసిన అదనపు మొత్తము హెచ్చించవలెను. ప్రతి 1% ఎక్కువకు, పూర్వము తెలిపినట్లు రోజుకు అర్ధణా ఇచ్చుటతోపాటు రోజుకు ఒకపైసా ఇయ్యవలసియుండును. తాను సిఫార్సుచేసిన అదనపుమొత్తము 1940 జనవరినుండి ఇయ్యవలెనని కమిటీనిర్ణయము. ఈ అదనపుమొత్తం పూర్తిగా డబ్బురూపంగానే చెల్లించవలసి యుండును. కొంతడబ్బు రూపంగాను, కొంత ఇతరవిధములగాను ముట్టచెప్పుటకు వీలులేదు. ఈ అదనపు మొత్తం గాకుండ మరొక ఉపకారమునుగూడ కమిటీవిధించెను. లాభము పుచ్చుకొనకుండ అసలుధరలకే ధాన్యము సప్లయి చేయుటమిత్తం ధాన్యపుకొట్లు నిర్మించు భారమును యజమానులమీద మోపెను. యజమానులకు డబ్బు వడలకుండ, కార్మికులకు లాభము కల్గుటకు ఇట్టి ధాన్యపుకొట్ల నిర్మాణము మంచి పద్ధతియని కమిటీ పేర్కొనుచున్నది.

తాను చేసిన సిఫార్సులవల్ల యజమానులకెక్కువ ఖర్చు తగులదనియు, కార్మికులకెక్కువ లాభము కలుగనదనియు దాని అభిప్రాయము.

కమిటీని నియమించిన సందర్భములు

కార్మికుల కిప్పు డిచ్చుచున్న జీతము గాక, అదనముగా ఏమైన ఇయ్యవలెనా అని నిర్ణయించుటకు ఎం ఎస్. క్లాక్కుగారిని మొదటనియమించగా, వారు అదనముగా ఏమియు ఇయ్యనక్కరలేదని సుస్పష్టంగా తమ నివేదికలో తెలిపిరి. అందుమీద కార్మికులు సమ్మెకు సిద్ధమైరి. మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారు జోక్యం కలిగించుకొని ఈ కమిటీ నియమించుట వలన, సమ్మె ప్రయత్నము ఆపివేసిరి. కమిటీ సిఫార్సులు తమకు సంతృప్తి కరముగా నుండనిచో సమ్మె చేయు హక్కును కార్మికులు వదలివేయలేదు. ఇట్టి సందర్భములలో కమిటీ నియమింపబడెను.

కమిటీ విచారణాంశములు

బొంబాయి అహ్మదాబాదులలో ఈ విషయంలో కుదరిన పరిష్కారమును, నాగపూరు ప్రత్తి చేర పరిశ్రమయొక్క స్థితిగతులను విచారించి నాగపూరులోనున్న రెండు ప్రత్తి బట్టల మిల్లులలో కార్మికులకు ఏమైన అదనముగా ఇయ్యదగియున్నదా, అటేచో ఎంత అదనముగా ఇయ్యవలెను. అని విచారించి నిర్ణయించుట కమిటీయొక్క కర్తవ్యమని ప్రభుత్వంవారు నిరూపించిరి.

బొంబాయిలో ఇండెక్సు నంబరు నూటినుండి నూట ఇరవైమూడులోగా, నూట ఇరవైమూడు దాటకుండ మూడు నెలలకాలముండుచో, అక్కడ కమిటీ సిఫార్సుచేసిన అదనపుమొత్తం మారదు. మూడు నెలలలో కలిగినమార్పు అక్కడ ప్రమాణముగా గైకొనబడెను. అహ్మదాబాదులో అట్లుగాక ప్రతినెల ఇండెక్సునంబరులో కలిగినమార్పుదలనుబట్టి అదనపు మొత్తంకూడ మారుచుండును. మధ్యరాష్ట్రప్రభుత్వంవారి ప్రకటనప్రకారం బొంబాయిలో పరిష్కారము నే అనుసరించవలెనని కార్మికప్రతినిధులు కమిటీకి తెలిపిరి. కాని కమిటీ విచారణాంశములలో అహ్మదాబాదు పరిష్కారముగూడ నొకటి కాబట్టి అట్టివాగ్దానమిచ్చుటకు వీలులేనని కమిటీ తెలిపెను. ఆర్థికమాంద్యము మూలంగా ఇతరచోట్ల మిల్లులకన్న నాగపూరుమిల్లులు ఎక్కువ నష్టపడినవనియు, అదనపు మొత్తము లిచ్చువలసివచ్చుచో మిల్లులు మూసివేయవలసినవనియు మిల్లు యజమానులు తెలిపిరి ఆర్థికమాంద్యమువల్ల నాగపూరు మిల్లులకు ప్రత్యేకంగా ఎక్కువ నష్టం కలిగినప్పటికిని, ఆ ఎక్కువ నష్టమును కొద్దికాలముండుగాని క్రమేణ దేశములో అంతు నష్టము ఒకేరీతిగా నుండక తప్పదు. కాబట్టి మిల్లు యజమానుల వాదము గూడ కమిటీవారు నిరాకరించిరి. అదిగాక అటు బొంబాయిన్న నాగపూరులో కార్మికుల జీతములు తక్కువగానున్నవి. బొంబాయిలో కార్మికుల జీతములు అంతర్జాతీయ ప్రమాణమునకు చాలా కొంతవరకు నున్నవి. నాగపూరు మిల్లుల ఆర్థిక స్థితిగతులు 1939 లో 1936-37 కన్న చాలా మేలుగా నున్నవి. కాబట్టి అదనపు మొత్తము ఇచ్చుట న్యాయమని కమిటీ యొక్క సమర్థనము.

కార్మిక సమావేశం

ఈ కమిటీ నివేదిక సంతృప్తికరముగానున్నదా అని విచారించుటకు నాగపూరులో ప్రతి చేరమిల్లుల కార్మిక యూనియనుయొక్క ప్రతినిధుల కాన్ఫరెన్సు సమావేశమగును. (అ. ప్రె)

మతాభిమానము దేశాభిమానమునకు అడ్డు కారాదు

శ్రీ ఒ. పుల్లారెడ్డిగారి హితవు

మహమ్మదుప్రవక్త జన్మదినోత్సవము

చెన్నపురి, మే 26:—

'ఎవరిమతముపై వారికి అభిమాన మున్నను మతాభిమానము దేశాభిమానమునకు కొంతమాత్రము అడ్డు కారాదు' అని నిన్న సాయంత్రం ముస్లిం ప్రవక్త జన్మదినోత్సవసందర్భమున అధ్యక్షత వహించుచు కమిషనరు ఓ. పుల్లారెడ్డిగారు తెలిపిరి.

కార్పొరేషనులోని ముస్లిం వుద్యోగస్థులు మహమ్మదు ప్రవక్త జన్మదినోత్సవము నిన్న సాయంత్రం ముస్లిం హైస్కూలులో జరిపిరి.

అబ్దుల్ హమీద్ ఖాన్‌గారు వేలకు వేలమంది చిత్రరంగ గావింపబడు ఈ దినములలో సౌభ్రాతృత్వము, సౌహార్దత, సఖ్యత, సర్వజనశ్రేయము బోధించిన మహమ్మదు ప్రవక్త సందేశము ప్రపంచములో నలువైపుల వ్యాప్తి చేయవలసియున్నదనిరి.

ఎస్. ఎం. ఘాజీల్‌గారు ముస్లిం జాతీయతియు నేటి సంగ్రామములో మిత్రమండలి పక్షమున నుండుట చాలా సంతృప్తికర మనవిషయమనియు, హిట్లరుగుతత్వము హిందూ, ముస్లింతత్వములకు వ్యతిరేకమనియు, ఇతర దేశములలోనున్న తమ సోదరముస్లింలకు కష్టసమయములో ఆదుకొను భారత ముస్లింలకు, ఇతర దేశ ముస్లింలు, లొంగ్లేయనియు, వారు తమ ఎడల అట్లు వర్తింపరనియు, ముస్లిమేతరులందరు ఖురాన్‌ను పఠింపవలె ననియు చెలిపిరి.

శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు మాట్లాడుచు ముస్లింమతము సంకుచిత దృష్టితో స్థాపింపబడినదో ఆలోచించు దేశము దాటివచ్చి యుండెడిదే గాదనిరి.

ఓ. పుల్లారెడ్డిగారి వుపన్యాసము

శ్రీ ఒ. పుల్లారెడ్డిగారు ప్రసంగించుచు కొంతమంది ప్రవక్తలు సౌభ్రాతృత్వము, భగవద్భక్తియు అను హంశములనుండి వక్రమార్గములు పట్టిరనియు, అబ్రహాం లింకన్ నీగ్రోల విముక్తి పాటుపడెననియు, అతడు ప్రవక్తస్థానమునకు కొంత దరిగా రాగలిగె ననియు, 'మామతము హెచ్చు అనిన మామతము హెచ్చు' అనుట వలననే ఈకష్టములకు కారణమాయెననియు కాని ప్రస్తుతము కొంత విశాలదృష్టి అలవడుచుండుట శుభావహ మనిరి.

ఇంకను మాట్లాడుచూ ఇటుల నుడివిరి:—

'వర్షములవలన పడిన నీరు నేరువేరు మార్గములగా సముద్రుని ఎట్లు చేరుచున్నదో అటులనే వివిధ భక్తిమార్గములచే నన్ను పొందవచ్చును' అని శ్రీ కృష్ణభగవానుడు గీతలో చెలిపియున్నాడు. అందరికి ఆదేవు డొకడే. గాని వేరువేరు పథము లవలంబించినను మనము చేరు గమ్యస్థానము మొకటేనని సుస్థిరపడును. ఇటుల చిన్న చిన్న పథములుండుటచేత నే జీవితమింతకో భాయమానముగ నున్నది.

అసహనము మూలమునే అల్లరులు వచ్చుచున్నవి కాని భారతదేశములో ఏమతమునందును అసహనభావము లేదు. ఇచ్చట ముస్లిము ఇతర ముస్లిము కన్న ఉత్తమ తరగతివా రని ఘాజీల్‌గారనియుండిరి. నేను ఇతర ముస్లిం దేశములకు పోలేదు. అందువలన నేను ఈసందర్భమున ఘాజీల్‌గారి మాటయొక్క యథార్థభావమును దెలుపలేను. (నవ్వు).

దేశములో విభేదములువచ్చి, హెచ్చు అశాంతి ప్రబలుచున్నది. మతాభిమానము దేశాభిమానమునకెంత మాత్రము అడ్డురా నవసరము లేదు. మతాభిమానమును వల్లడించుట కనవసరకృత్యములు చేయవచ్చును. దేశముకొరకును పాటుపడవచ్చును. ప్రతివారును దీని ప్రాముఖ్యతను గమనించినచో భారతదేశములో ప్రజాజీవితమును అశాంతియుతిముగావించిన విభేదములు తొలగి సామరస్